శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక

కాకినాడ

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౮. { విరోధి. చైత్రి-భాద్రిపదములు } సంచిక ౧-౩.

కాకినాడ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు ౩-౦-౦.

1949-50.

విషయసూచిక.

శ్రీవాణీగిరిజాశ్చిరాయదధతో వక్షోముఖాఙ్గేషు యే
లోకానాంస్థితిమావహన్త్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవామ్
తేవేదత్రయమూర్తయస్త్రిపురుషా స్సంపూజితావస్సురై
ర్భూయాసుః పురుషోత్తమామ్బుజభవశ్రీకన్ధరాశ్శ్రేయసే.

స్వవిషయము.

పరిషత్పత్రికను ప్రకటించుట కొన్ని యనివార్యకారణములచే నాలస్యమైనందులకు సహృదయులై పాఠకులు క్షమింతురుగాక.

ఈ పత్రికయందు బద్దెనరేంద్రుని నీతిసారముక్తావళిని ప్రకటింప నారంభించితిమి. ఇది యమూల్యమగు నొక ప్రాచీనగ్రంథము. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు దీనిని ప్రథమమునఁ బ్రకటించి యాంధ్రలోకమునకు బరమోపకార మొనర్చియున్నారు. వారి యొక్కయు, చిత్రాడలో ప్రకటితమైనట్టియు ముద్రితప్రతులును, మా భాండాగారమునందలి తాటియాకు ప్రతియు దీని కాధారములైనవి. మడికి సింగనార్యకృతమగు సకలనీతిసమ్మతమున నుదహరింపఁబడిన పద్యములతో నీ గ్రంథభాగములను పరిచూచి పాఠభేదముల నిచ్చితిమి. గ్రంథము లభించినరీతిని ప్రకటించుటయే మాయుద్దేశము. పండితులిందలి గుణదోషములవిమర్శించి సంస్కరించుకొందురుగాక.

సాహిత్యవిమర్శనములందు విషయము ప్రధానముగాని వ్యక్తి దూషణము గాదు. ఎన్నడో సాహితీప్రపంచమున దమ శక్త్యనుసారము భాషాసేవ యొనర్చి కీర్తిశేషులయిన శ్రీ వేదము వారి యొక్కయు తదితర ప్రాచీన పండితబృందముయొక్కయు పాండిత్య నిరసనాపూర్వకముగ నింకను పత్రికలయందు వ్యాసములు ప్రకటింపబడుట కడుంగడు శోచనీయము. శ్రీ వేదమువారు నేటివిమర్శకబృందమునకు బాదితులు కాకపోవచ్చును, వారి రచనలు దోషపూరితములు గావచ్చును. అయినను వారినింకనుదడవి నిందింపనేల? శ్రీ వేదమువారును యితర పండితులు నొండొరుల గ్రంథములకై తీవ్రవిమర్శనము గావించిన కాలము నొక వాదోపవాదయుగ మనవచ్చును. వారి పారస్పరసంఘర్షణముల నాంధ్రలోకమున నొక యపూర్వమగు వలబడి కలిగినది. పెక్కు గ్రంథము లాదినములలో టీకలతో, వ్యాఖ్యానములతో బ్రకటింపబడినవి. నేడాంధ్ర గ్రంథముల జదివి పాఠకులు రసాస్వాదన మొనర్పఁగలుగుట వారి వారి యమూల్యగ్రంథ ప్రకటనమునసే యనుట మతము విస్మరింపఁదగినది కాదు. వారి ప్రకటనములగల దోషముల మన ముచితరీతిని సంస్కరింపవలెను గాని వారిని నిందించుట తగదు. మఱియొక విషయము. ఒకే గ్రంథమును పలువురు ప్రకటించుటలో నన్యోన్య దూషణ మెందులకు? పూర్వ ప్రకటిత గ్రంథములగల దోషముల సంస్కరించి మాగ్రంథమున మెరుఁగుపెట్టితిమని వ్రాసికొనిన జాలదో? ఇంతకును భాషావిషయముల నిదమిత్థమని నిర్ణయింపగలుగుటయు సుకరము కాదు. కొన్ని యాధునిక విమర్శనముల జూచుటచే మాకుగలిగిన యనుతాపమును పండితలోకమున కెఱుఁగపఱచుటకై వ్రాసితిమి. యిట్లు తీవ్రవిమర్శనానలసంతప్తులై కాబోలు కవితాప్రపంచమున మహాకవులు సైతము

తే. బోధమల్పంబు గర్వ మభ్యున్నతంబు
శాంతినిష్పచ్చరంబు మచ్చరము ఘనము
కూప మండూకములుబోలెఁ గొంచె మెఱిఁగి
పండితంమన్యులైన వైతండికులకు.

తే. నికటమునుండి శ్రుతిపుట నిష్ఠురముగ
వదరి కాకులు బిట్టు పెద్దలదినవ్వ
మడిఁగి రాయంచ యూరక యుంటలెస్స
సైఁచ రాకున్న నెందేనిఁ జనుట యొప్పు.

అని నిరాకరణ మొనర్చుచుండిరి. భర్తృహరియు దన సుభాషితమున

శ్లో. బోద్ధారో మత్సరగ్రస్తాః
ప్రభవఃస్మయ దూషితాః
అబోధోప హతాశ్చాన్యే
జీర్ణ మఙ్గే సుభాషితమ్.

అని వ్రాయవలసివచ్చినది. విమర్శకులు న్యూనతాపాదకములగు నిందావాక్యములవదలి వాఙ్మయవిమర్శనముల శాస్త్రమే విమర్శింపవలయునని మా యాశయము.

గ్రంథస్వీకారము.

1. అభిషేకనాటకము:— శ్రీ బులుసు వెంకటేశ్వరులు గారిచే రచింపఁబడినది. వెల రు 1—0—0 లు.

ఇది సుప్రసిద్ధభాస నాటకమున కాంధ్రీకరణము. గ్రంథకర్తలు పాఠకులకు చిరపరిచితులు. అష్టావక్రచరిత్రము అహల్యా గౌతమము అను పద్యకావ్యములను, మహాపురుషులు, శ్రీ మహర్షి జీవిత కథామృతము అను వచన గ్రంథములను వీరిదివరలో రచించిరి. దిఙ్నాగకృతమగు కుందమాలను గూడ నాంధ్రీకరించిరి. వీరు సులభమగు శైలిని దమ గ్రంథముల రచించియున్నారు. ఆంధ్రీకరణము మూలానుసరణముగ నున్నది. గ్రంథమున కుపోద్ఘాతముగ భాసమహాకవిని గూర్చి పెక్కు విషయములు విపులముగ చర్చింపఁబడినవి. తిరువనంతపుర నాటకముల కర్త సుప్రసిద్ధప్రాచీననాటకకర్త యగు భాసుఁడే యనియు నతని కాలము క్రీ. పూ. 4,5 శతాబ్దములై యుండుననియు నిర్ధారణమొనర్చిరి. కాలనిర్ణయమున భిన్నాభిప్రాయములు గలవు. వీరి నిర్ణయానుసారము భాసుఁడు పతంజలికి పూర్వుఁడును పాణినికి కొంచెము తరువాతి వాఁడునగును. అందులకు గొన్ని యుద్దంకులు గలవు వానిని దెలియఁగోరువారు భాసునిగూర్చి వ్రాయఁబడిన గ్రంథములఁ జూడనగును. గ్రంథకర్తలు విశేషపరిశ్రమ మొనర్చి భాసుని గూర్చిన వాదోపవాదముల సంగ్రహముగను స్పష్టముగను మనకు దెలిపియున్నారు. వీరి యాంధ్రీకరణమును పాఠకులకు దెలుపుటకై రెండు పద్యములు:—

మ. రమణీయంబగు నే యశోకవనిలో రాజిల్లు పత్రంబు పై
తను మండోదరికూడఁ ద్రుంపదతి సౌందర్యంబు క్షీణించు న
న్నమహార్తిన్, మలయానిలమ్ముంబు లతలన్ బాఁదుమంబున్ యథే
చ్ఛము పోకన్ వెలిఁగొందు పట్టివని ధ్వంసంబొటయాశ్చర్యమా.(౩-1)

చ. అసిత భుజంగమంబు సరియౌనసఁబోలిన యేక వేణితో
నసమగుపట్టి నెన్నడుము నాత్మవిభున్ దలపోయుడెందము
చ్ఛ్వసితము పత్నిపూరితము వక్త్రముతో గృశ దేహయష్టినిం
పెసఁగును సూర్య తేజమున నెండిన సారసమాల యోషనన్.(౩-7)

(౨) దక్షిణదేశ భాషా సారస్వతములు — దేశి. మదరాసు విశ్వవిద్యాలయాంధ్ర ప్రధానోపన్యాసకులగు శ్రీ కోరాడ రామకృష్ణయ్య ఎం. ఏ. గారిచే ప్రకటింపఁబడినది. వెల రు ౨—౮—0.

ఆంధ్రభాషాస్వరూపవిమర్శక ప్రపంచమున శ్రీ రామకృష్ణయ్యగారిని వారి యమూల్యమగు వ్యాసములను చదువని వారుండరు. వీరు ద్రావిడభాషాస్వరూపనిర్ణయపరిజ్ఞానమున సిద్ధహస్తులు. ఆంధ్రము, తమిళము, కన్నడము, తుళు మొదలగు ద్రావిడ భాషా లోకకుటుంబమునకు చెందినవనియు, నాకుటుంబము సంస్కృతాది భాషాకుటుంబమునకు భిన్నమనియు వీరు కాల్డ్వెలు మున్నగు విమర్శకాగ్రేసరులతో నేకీభవించి, యా సిద్ధాంతములను స్పష్టముగ నిరూపించుటకై భాషాచరితము, సంధి మున్నగు గ్రంథములను, పెక్కు వ్యాసములను ప్రకటించిరి. ద్రావిడభాషాకుటుంబముకూడ సంస్కృత ప్రాకృత భాషాజన్యమను వాదమును లేకపోలేదు. వాదోపవాదముల సారమును భాషాస్వరూప విమర్శకులు తెలియఁగుదురు. ఈ గ్రంథమున గల వ్యాసము లిదివఱలో భారతి మున్నగు పత్రికలలో వెలువడి యున్నను వానిని దగురీతిని సంస్కరించి గ్రంథరూపమున నొక విలక్షణత గలుగునట్టుల గూర్పఁబడినవి.

సంస్కృతాద్యార్యభాషాసంప్రదాయముల ననుసరించినపద్ధతి మార్గపద్ధతియనియు, నాంధ్రము, తమిళము మున్నగు దక్షిణదేశభాషల నాయాభాషాస్వరూపముల నెఱుకపఱచు పద్ధతి దేశిపద్ధతి యనియు వ్యవహరింపఁబడుచున్నది. ఆంధ్రకన్నడభాషల నేఁడు బ్రకటితమగు సారస్వతమున మార్గపద్ధతియే హెచ్చుగ గన్పడుచున్నను దేశిపద్ధతి ననుసరించు యక్షగానోదాహరణములు, షట్పదులు, ద్విపదలు, ఏలపాటలు, పదములు మున్నగునవి పెక్కులుగలవు. కేవలము భాషయందేగాక ఛందస్సునందు నవి విలక్షణమార్గముల నడచినవి.

ఈ గ్రంథమున భాషాలక్షణములనువ్యాసమున గ్రంథకర్తలు తమ వాదానుసారము ద్రావిడభాష లేకకుటుంబజనితములని నిరూపించుటకు పెక్కు యుపపత్తుల నిచ్చియున్నారు. ద్రావిడభాషావిశేష లక్షణములు సోదాహరణముగ నిందు నిరూపింపఁబడినవి. వీనితో నేకీభవింపని ప్రాకృతజన్యవాదులు సైతమిందలి విషయముల బాగుగ గమనించి తమ తమ సిద్ధాంతముల బలాబలములను విమర్శించుకొన వలసియున్నది. సారస్వతలక్షణములు, ఛందస్సాహిత్యరీతులు మున్నగు నితరవ్యాసముల జాను తెనుఁగున గల ద్విపదలు, పాటలు మున్నగు వాని ప్రత్యేకత చర్చింపఁబడినది. కేవలము మార్గగణబద్ధములగు గేయములు సంస్కృతాదిభాషలయందును కొన్నిగలవు. శ్రీరామకృష్ణయ్యగారు చిరకాలపరిశోధనాఫలితముగ భాషాస్వరూపమును గూర్చి వ్రాసిన విషయము లమూల్యములు. అందలి గుణదోషనిర్ణయమునకు భాషాస్వరూపవేత్తలే ప్రమాణము.

అనంతుని ప్రశస్తి

(విద్వాన్ రావూరి దొరస్వామిశర్మకవి)

అనంతామాత్యుఁడు పంచమవేదమైన భారతము దెనుంగు బాస నభిరామముగా రచియించినట్టి యున్నతచరితుండగు తిక్కకవి నాయకుండాదట మెచ్చి భవ్యభారతియనఁ బేరుగన్న కవిరత్నము. బయ్యనమంత్రికి మునిమనుమఁడు.

అనంతుని ఛందోదర్పణము తదితర కృతులకన్న నాంధ్రవాఙ్మయమున నెక్కువ వన్నెకెక్కినది. ఇక్కవి తరువాతి లాక్షణికులెల్లరచేఁ బేర్కొనఁబడియె. చిత్రకవి పెద్దన 'త్ర్యక్షవరప్రసాద కవితాధ్యుని వేములవాడ భీము నయ్యక్షతిరథ త్రివిస్ఫుర దనంతు ననంతుని' యని తనసర్వలక్షణసారసంగ్రహమున లాక్షణిక కవిస్తుతి పద్యమునఁ బేర్కొనియె

మరియుఁ బెద్దన యితనిఛందమునే చాలవఱ కాధారముగాఁ గొని గ్రంథము రచించె. ముద్దరాజు రామన కవిజనసంజీవనిలో సఖండాఖండబిందుప్రసక్తమున ననంతుని మతమును విమర్శించెను. ఇంక నేయేకవుల ననంతుని బేర్కొనెనో ప్రస్తుత ముద్రిత కవిసంజీవని యసమగ్రమగుటచేఁ జెప్పవీలులేదు. సులక్షణసారములో లింగమగుంట తిమ్మకవి యనంతుని ఛందములోని యనేకపద్యముల గ్రహించెనని కవుల చరిత్రలో వ్రాయఁబడియున్నది. ఇది యముద్రిత సులక్షణసారవిషయము. ప్రస్తుత ప్రచారములోనున్న ముద్రిత సులక్షణసారమున రమారమి 40 పద్యము లనంతుని ఛందములోనివి యెత్తి వ్రాయఁబడియున్నవి. ఇవ్విషయము నారచించిన సులక్షణసార విమర్శలో స్పష్టముగా నిర్దేశింపఁబడియున్నది.

అప్పకవీయమున ఛందోదర్పణ పద్యములు పది గైకొనఁబడి యున్నవి. (చూ. అప్పకవీయములోని యుదాహృత గ్రంథముల పట్టిక). అందేమతి పూర్వగ్రంథనామ సంగ్రహమున ననంతుని ఛందము పేర్కొనఁబడియె. పంచాశద్వర్ణనిర్ణయసందర్భమున ననంత మతము ఖండింపఁబడియున్నది. భీమన పదిచెప్పె ననంతామాత్యుండు చేసె వెనుక యతులిరువదినాల్గని యతిపరిచ్ఛేదాది యందుఁగలదు. వెండియుఁ బద్యపరిచ్ఛేదాదియందు హరభక్తుండగు భీమసత్కవి ననంతామాత్యునిం బెద్దపద్యోతునిందాతనఁ గాచిరాజు బసవప్పన్ భైరవున్ శ్రీధరున్ బరమోత్సాహముతో మదిం దలఁచి చెప్పంబూనితిన్ వారిచేత రచింపబడినట్టి ఛందముల చందంబెల్ల నందంబుగా" నను పద్యమున ననంతుఁడు స్తుతింపబడియె.

సర్వలక్షణసార సంగ్రహకర్త కూచిమంచి తిమ్మకవి యనంతుని యర్థబిందు ప్రాసపద్యమును జర్చించియున్నాఁడు. మఱి యందే యొకచో భోజరాజీయ పద్యము స్వీకరించెను.

కస్తూరిరంగకవి యానందరంగరాట్ఛందమున నప్పకవిని పేర్కొనఁడయ్యెఁగాని యనంతునిఁ బేర్కొని, యతనిఛందములోని పద్యములఁ బెక్కింటినుదాహరించె "చనునుత్తమ గంధర్వణ హనుమదనంతనకవి రాక్షసజయదేవనుత శ్రీధరగోకర్ణ నీలకంఠాది భీమనచ్ఛందంబుల్" అను పద్యములో దశవిధచ్ఛందంబులం దనంతచ్ఛందమొకటిగాఁ బరిగణింపఁ బడియున్నది. వెండియు ననంతచ్ఛందమున నిరువదినాల్గు యతులున్నట్లు, ఆర్యాగీత్యాదులు చెప్పఁ బడినట్లు పేర్కొనఁ బడియె. రంగకవి ఛందోదర్పణమునుండి ౩౩ పద్యములు గ్రహించియున్నాఁడు. అనంతచ్ఛందములో నివిగా నందుఁ బేర్కొనఁ బడిన యీక్రింది నాల్గు పద్యములు ప్రస్తుత ముద్రిత ఛందోదర్పణమునఁ గానరావు.

(1) ఇత్వమేత్వము లును నిలవర్ధోన్ముఖములు (ఛం౧-౨-౧౮౪)
(2) మీఁదిముఖములైన మిడియించు (ఛం౧-౨-౧౮౫)
(3) పద్మాసమానయుగు (ఛం౧-౩-౧౧౦)
(4) కృష్ణుఁ డిచ్చె నాలుగేసి కోకలు (ఛం౧-౩-౨౫౯)

మొదటి రెండు పద్యములలోని విషయము పరికింప ఛందోదర్పణమున నవియుండవని స్పష్టమయ్యెను. మూడవ పద్యము కథా సందర్భమున నేదో కావ్యమునకుఁ జేరినదిగాఁ దోఁచెడి. ఆపద్యము పూర్తిగ్రింద రచించెద.

క. పద్మాసమానయుగు మన
పద్మావతిఁ జూచి ధరణిపాలక సుతుఁడు
ద్యన్మోదంబునఁ దనముఖ
పద్మము నలరించెననుచుఁ బరిజనులలరన్.

ఈపద్యత్రయమే గ్రంథస్థములో ? నాల్గవది కావ్యచింతామణిలోనిదని యప్పకవి చెప్పెను.

రాఘవపాండవీయవ్యాఖ్యలో 'ప్రథమాంత విభక్తులపై' అను వసంతచ్ఛందః పద్యమును రెండుచోట్లను, పోతిమింశబ్దమునకు లక్షణముగా 'శివతీఁగయును' చను పద్యమును ముదరాజు పెదరామన యుదాహరించెను. శివతీఁగయను పద్యము నేఁటి ఛందోదర్పణమున లేదు. ఆపద్యము శైలియు కృష్ణసంబోధనము పరికింప ననంతుని పద్యముగా నుండనగునని తోఁచెడి. అట్లున్న జతుర్థాశ్వాసమున వ్యాకరణభాగములోనుండును. చిత్రకవి యనంతన 'ప్రథమాంత విభక్తులపై' నను పద్యమును దన హరిశ్చంద్రనలోపాఖ్యాన వ్యాఖ్యలో నుదాహరించె.

మఱి యింకఁగొందరు తమ కృతులలో నితనినుతించిరి. చారుచంద్రోదయకర్త చెన్నమరాజు 'అధికలక్షణసంపన్నులై తనర్చు సైరవునసంతు భీమునిఁ బ్రణుతిచేసి' యని వ్రాసెను.

'నన్నయభట్టు భీముని ననంతు నథర్వణుఁ దిక్కహోత్రి' యని కవిస్తుతియం దధ్యాత్మరామాయణమునఁ గాణాద పెద్దన పేర్కొనెను. ఇంక నెందఱనంతునిం జెప్పినారో! శ్రీనాథుఁడు, పోతన, నిశ్శంక కొమ్మన, మడికిసింగన, జక్కన, గౌరన మున్నగు కవులు మనయనంతునికి సమకాలికులు. అనంతామాత్యుఁడు లాక్షణికుఁడు ప్రబంధ కవియునై విశ్వవినుతికిఁ బాత్రుఁడైన యజరామరకీర్తిశరీరుఁడు.

—ఛందోదర్పణోపోద్ఘాతపరామర్శనము—

శ్రీ గిడుగు వేంకటసీతాపతిగారు తమ యుపోద్ఘాతమునఁ జర్చించిన విషయములు కొన్నిటితో నామతం బేకీభవింపకున్నది. ఆయంశములను నామతభిన్నతకుఁ గారణములను గ్రిందఁదెలిపెదను.

(1) సీతాపతిగారిట్లు వ్రాసిరి "అనంతుఁడు భీమకవినిగాని; కవిజనాశ్రయమునుగాని ఎరిగిఉన్నట్లు కనబడదు. అనంతుని ఛందోదర్పణమును ఎదుటనుంచుకొని అప్పకవి కొన్ని వృత్తములకు లక్ష్యములు వ్రాసినట్లు స్పష్టముగా కనిపించుచున్నది...... ఈలాగున అనంతుడు కవిజనాశ్రయము ఎదుటనుంచుకొని తనఛందోదర్పణమును వ్రాసియుండునేమో అని ఎంత పరిశీలించిచూచినను పద్యములలో పోలిక ఎక్కడనయినను కనబడలేదు" (6–7 పుట)

భీమునానంతునల పద్యములనుఁ బోలికలున్నవని యీక్రింది పద్యములవలన స్పష్టపడును:—

క॥ హృద్యానవద్యకావ్యము
గద్యము పద్యమని చెప్పఁగా ద్వివిధముగున్
గద్యంబ పాదపదనిక
రద్యోతిత నవరసార్థరచనలఁ జెల్లున్.

క. నాలుగు పాదంబులచే
నాలుగు పాళ్లు గూడినం బద్యము

పద్యాలియు నిరుదెఱంగైచను
నోలిని వృత్తములు జాతులోనరం గృతులన్.

క. కమనీయ వృత్తములు గణ
సమక నిబద్ధములు శేషజాతులు మాత్రా
సమక నిబద్ధములగు నొ
క్క-మాత్ర లఘువై ద్విమాత్రకము గురువయ్యెన్.

(భీమనచ్ఛందము-సంజ్ఞాధికారము)

క. హృద్యంబుగఁ గవితచందమేర్పడఁ గృష్ణా.

గీ. వరఁగుఁ గవిత గద్యపద్యంబులన పాద
కల్పనంబులదు గద్యమనకు
పాదనియతినొప్పుఁ బద్యంబులవియు వృ
త్తములు జాతులనఁగ నమరుఁ గృష్ణ.

క. వృత్తంబులు గణబద్ధము
లుత్తమముగ జాతులెల్ల నొనరఁగ మాత్రా
యత్తంబులు లఘువగుఁ బరు,
షోత్తమ యొకమాత్ర గురువునొడవు ద్విమాత్రన్.

(అనంత-1ఆ-5, 6, 7 పద్య)

గీ. మొదల నడుమను తుదగురు వొదవెనేని
భజస లగునట్లు లఘువును బరఁగెనేని
యరతలగు నట్లు మూఁడేసి గురువులున్న
లఘువులున్నను మగణంబు నగణమగును॥

(భీమ-సంజ్ఞ-16-పుట క్రింది పాఠము.)

గీ॥ గురులఘువులోలి మూఁడేసి కూడిన మన
లాది మధ్యావసానంబులందు గురువు
లొంద భజసలు లఘువు లట్లొంద యరత
లనఁగ నయ్యష్టగణము లొప్పును ముకుంద. (అనంత-2-12)

క. వరుసఁ గురు లఘు లఘు గురు,
గురులఘువులు గల పదంబు లగున్ మఱి దీర్ఘ
స్వరయుతమై యున్నఁ గణా
క్షరములు తద్గణము రెండుగా నెన్నఁబడున్. (భీమ-సం-21)

క. గురువును లఘువును లఘువును,
గురువును హవ లగును గలలు గురులఘు సంజ్ఞల్
వరుసను గగ లల గణముల,
కరయఁగ వర్ణములు ద్విగుణమై యొప్పారీ. (అనంత-1-15)

(భీముఁడు చెప్పిన గురు లఘు పునరుక్తిని దీసివేసి గలలు గురు లఘు సంజ్ఞలని యనంతుఁడు మార్చి వ్రాసె.)

గీ. జ్ఞాకు వడిచెల్లు రత్నకంకణ మనంగ
ఝ్ఞాకు వడిచెల్లు బర్హి పింఛంబనంగ
ణాకు వడిచెల్లుఁ గనకమండపమనంగ
నాకు వడిచెల్లు దివ్యగంధంబనంగ
మాకు వడిచెల్లు విజిత శంబరుఁడనంగ. (భీమ-సం-69)

ణాకు నిట నాల్గు చెల్లుఁ బాండవసహాయ
నాకు నిటనాల్గుచెల్లుఁ గంధర్వజనక.
మాకు నిట నాల్గుచెల్లు సంపదలరాజ. (అనంత-1-116.)

(జ్ఞా, ఝ్ఞా ల తోడి శబ్దములు లేమింజేసి యనంతుఁడవి మానెను.)

క. ధర బ ఝ లను నీ రెండ
క్షరములు విన్నయది లేదు శబ్దము మొదలన్
మరి ఱలపములను నేన
క్షరములు తమ తమికెల్ల కమలాధీశా. (భీమ-సం-72,

క. ధర నెక్కటి వర్లై తగు శరముఱవలు (అనంత-1-118.)

(యుర మఱవ యిత్యాది భీమన పాఠములుగలవు గాని పై పాఠమే పెద్ద నానంతాదు లాదరించుటచే నదియే గ్రాహ్యము.)

వినయుం,బు నయుం,బు నయ, జ్ఞనకున్. (భీమ-వృత్త-7.)
వినయుం, బొనరిం, తునవం, తునకున్. (అనంత-2-13.)
ఉద్యన్మాగాయుక్తంబైనన్,
విద్యున్మాలావృత్తంబయ్యెన్. (భీమ-వృ-25.)
మాద్యద్భక్తి న్మాగాయుక్తిన్,
విద్యున్మాలా వృత్తంబొప్పున్. (అనంత-2-22.)
చిత్రజోపమ హాలముఖి
వృత్తమయ్యెను రనసలన్. (భీమ-వృ-32)
చిత్రజాతుని గురునికై ...
పొత్తుగా హాలముఖ మగున్. (అనం-2-24)
మత్తావృత్తంబగు మభసంబు
ద్యత్తేజ స్సంగయుతముగాఁగన్. (భీ-వృ-37)
మొత్తంబారున్ మభములు నితో
దాత్తంబై సస్ఫురితగశారా
మత్తావృత్తంబగు మహిఁగృష్ణా. (అనంత-2-27)
నందితప్రియరసంబుపై రవం
బొందిి వచ్చిన రథోద్ధతంబగున్. (భీమ-వృత్త-44)
నందగోపవరనందనున్ రమా
నందుఁ బ్రస్తుతిరొఁసర్చి మద్యతిన్
అందమై రనరవాహ్యయంబు లిం
పొందఁజెప్పిన రథోద్ధతంబగున్ (అనంత-2-37)

సముజ్జ్వలాంగా జతజంబు రేఫతో
సమర్ప వంశస్థ సమాహ్వయంబగున్.

(భీమ-వృత్త-54)

నమోనమో దేవజనార్దనాయ తే,...రమించు వంశస్థ వి
రామముద్రిలన్, సమంచితంబై జతజంబు రేఫయున్ అనం-2-499
జలరుహవక్త్రి సజాయగణంబుల్, వెలయఁగఁ దోదకవృత్తమఁ
చెప్పన్ (భీమ-వృత్త-56)
చెలఁగి సజాయఁ జెందిన ... వెలయఁగఁ దోదకవృత్తవిభాతిన్.
(అనంత-2-46)

అనంగసన్నిభ రుచిరాహ్వయంబగున్
ఘనంబుగా జభస జగఁబులందినన్ (భీమ-వృ-64)
అనంగకోటి విలసదంగ వైభవున్,... ...
కనన్ జభంబులు సజగాసుసంగతిన్ (అనంత-2-61)
సారంబుగాఁ దభజజంబు వసంతరాజా
కారా వసంతతిలకంబగు గాయుతంబై (భీ-వృ-69)
ధీరోత్తముల్ గిరియతిన్ దభజాగగల్ పెం
పార వసంతతిలకాఖ్య మొనర్తురొప్పన్ (అనం-2-68)
ననరసలగముల్ పెనంగిన పద్యకో
ధన వినుమపరాజితంబగు రేచనా (భీ-వృ-70)
చనుననయుతమై రసంబు లగంబులై
తనరఁగ నపరాజితం బహిరాద్యతిన్ (అనం-2-66)
శ్రీనివాస రసభావలిఁ జెంది గగంబుల్
భూనుతంబుగ నొడంబడి భూనుతమయ్యెన్ (భీ-వృ-74)
శ్రీనివాస పురుషోత్తమ సింధువిహారా
భూనుతంబు రసభాగఁ బొందిగ యుక్తిన్ (అనం-2-68)

జరల్ జరల్ జగంబుగూడఁ జాలి రేచనానిధి
స్ఫురద్విరామమై ధరిత్రిఁబొల్చుఁ బంచచామరన్.

(భీమ-వృ-82-పుటక్రింది పాఠము)

సులక్షణసారమున నిప్పద్యమే కొంతమార్పుతో నిట్లుగలదు. ('జరల్ జరల్ జగంబుగూడ సన్నుతిన్ రచింపఁగాఁ బరాజితాజగీర వీర పంచచామరంబగున్' ఈపాఠము నీక్రిందిపద్యము పోలియున్నది)

జరేఫలుం జరేఫలున్ జసంయుతంబులై తగన్
ప్రరూఢమైనఁ బద్మనాభ పంచచామరంబగున్ (అనం-2-76)

కదియంగ నసనసనగగములగును బాలా
కదళమునఁ జను నది దళమయతి నుగాఁగన్ (భీ-వృ-87)

పదునయిదు లఘువులును బరఁగ గగ మొందన్
బదియగునెడ విరతియు బలసి పాదనూపన్
బాదవిహారినుతులఁ గడుఁ బొలుపగుచుఁ బాలా
కదళమునఁ బంగుకవిజనులు గొనియెడన్ (అనంత-2-84)

శ్రీరమణీ ప్రియమల్లియరేచ విశిష్ట కల్పమహీజభా
భారసమంబుల సంబురుహంబగు భానువిశ్రమయుతమై

(భీ-వృ-108)

(భారసమంబుల భానువిరామము వల్క సంబురుహంబగున్-అని సులక్షణ సారస్థపాఠము)

వారకిరీట మణిప్రభారణాంచిత యంచు శ్రీపతిఁగూర్చి భాభార సమంబుల భానువిరామముఁ బల్క సంబురుహంబగున్ (అనం-2-95)

పంచశరాభ సంచితపుణ్య భమసభసనసయ పరిమితమైనన్.
గాంభీర్యపదాఖ్యం బంచితమయ్యెన్ గ్రమాయతి
దశవసు కలితముగాఁగన్ (భీ-వృ-119)

అంచితలీలఁ బెంచిన శౌరిన్ హరిదిభపరిమిత యతులొనఁగూడన్
మించి రచింపన్ గ్రౌంచపదంబొప్పగి భమసభనన
ములనయ మొందున్ (అనంత-3-111)

ధీరాసారతోద్యదారత్వ స్థిరగుణ! వసుదశమయతిన్ భుజంగ
విజృంభితా
కారంబారంగాఁ దోఁచున్ సంగత మమత సనసర కారస్థై
వగయుతంబుగాన్ (భీమ-వృ-128)

శ్రీరాజా హ్యాశ్వ్యభిలాక్షించున్ జెలఁగిమమల్ ననసఁ
జెందరేఫనలున్ జగన్
ఘోరాఘౌఘాభిద్వేషిం బేర్కొనఁగ వసుశశయతియాగున్
భుజంగ విజృంభితన్ (అనంత-3-114)

పదునొకఁడు నగణములతుదసగణమును గురువుఁ
గదిసి మృదుపదరచన నొకవి క్రియఁబ్రాసా
ప్రదనిరతిమనుసదగుసది సుకవివరులు పొగ
డుదు రసమబహుకృతులవిదితలయహారిన్ (భీ-వృ-130)

పదునొకఁడు నగణములు గదిసి సగమొనయభువి
విదితముగ బుధులు వలుకుదురు లయహారిన్ (అనం-3-133)

వారశ్రీసంసేవ్యవత్త్వా మతాగా, కారంబునిత్తా జగగస్వరూపం
బారంగం బూర్వాపరార్ధంబులైనన్ నారీప్లుతంబన్నది నామ
మయ్యెన్ (భీమ-వృ-134)

శ్రీరోదస్యన్తర్ధ్యగేహ మతాగా, సారంబును శ్రోత్రజల్గగంబున్
బూరింపంగాఁ బాదముల్ రెంటరెంటన్, నారీప్లుతంబయ్యె
ననంతమూర్తీ (అనం-3-120)

చారిత్రనిదాన తజానమలు, ధ్రువమయ్యె నకారచతుష్కముతో
గూరంగఁబడ న్నుభయార్ధములన్, విరచింపఁ మనోహర వృత్త
మగున్ (భీమ-వృ-133)

తొల్త్రరాజశమేళ రజావములు, ధ్రురమైన నకారచతుష్కముతోఁ
గూరంగ నగంబులు గూడినవో, హారవృత్తము చెల్వగు నద్రిధరా.
(అనం-2-121)

రవి దివిజ రాజ గీర్వాణరాజ దేవాధిదేవ
కవలయుప్రియు లిప్పాటఁ గూడ నేను గణములు
నవిరళముగఁ బ్రాపడి మధురాక్కరంబు ధరలోనఁ
గవిజనాళియుఁ దెలిఁగించఁ గవులకింపు జనింప
(భీమన-ఛం-3-27)

రవియు నింద్రులు మువ్వురు రాజశండును గలసి
రవి సుధాకరలోచను రాజకానన సరోజ
రవికులేశుఁ గొలుతురని ప్రస్తుతింతురు ధరిత్రి
నవిరళంబగు మధురాక్కరాఖ్యచే సత్కవులు (అనం-3-42)

ఇంద్రగణములు మూఁడినగణంబొకటి
చంద్రాస్య ద్విపదకుఁ జనుఁ జెప్పరేచ. (భీమ-ఛం-3-30)

ఇంద్రులు మువ్వురు నినుఁ డొక్కరుండు
సాంద్రమై రెండొక్కొక్క చరణంబుగొలుప (అనం-3-48)

క. ఒక్కటి మొదలిడి మడువుచు
నక్కడఁదుదఁ దాఁ కలఘువు లందలి లెక్కల్
లెక్కించికూడఁ బడపడి
యొక్కటి మటియుందఁ గూడ నుద్దిష్టమగున్
(భీమ-ప్రత్యయ-5)

క. ఒక్కటి మొదలుగ నిను నొ
క్కక్కనచో లఘుయుతంబులన్నియుఁ బ్రోగ
రొక్కటి కలియఁగఁ దోఁచును,
గ్రక్కున నుద్దిష్ట మిత్తు శార్మ్కకజనకా. (అనం-3-68)

క. విను వసతి వసతి దప్పక
వనమునఁ గాపిన్న వచ్చివచ్చి చనుండా
పనఁగను నభీక్ష్ణ మిడిత్రి
మ్మనఁ గాఁగృతులన్ గ్రియాసమభిహారముగున్.

(భీమ-దోషాధికార-7)

సీ. ఈ వెన్నముఱ్ఱిచ్చు దానిల్లిల్లు దప్పక
చొచ్చుఁ బొమ్మన వీవ్వసొంపుమిగుల
ఇటు వచ్చివచ్చి నీవేలనిల్చితి
కృష్ణయనిన నాశ్చర్యంబు పొసరియుండు,
ఇమ్మిమ్మ శౌరికి నిమ్మపండనఁ
గ్రియాసమభిహారంబు ప్రకటన కొక్క-

(అనంత-4-10)

క. పరఁగ నికారోపరి త
త్స్వరమ యికారంబుతోడ సదృశముగా ని
వ్వరి యుల్లిది యిట్లన కి
వ్వరి దిల్లిట్లనఁగుసంధివర్గంబయ్యెన్.

క. స్వరగణముగూడి కృతిఁ ద
త్స్వరమైన నకార మొదివా్రై చనఁగా
దొరవీవు నజుఁడు పనశము
దొరవీ వున్నాఁడు ననిన దుస్సాధితముగున్.

(భీమ-దోష-14-15)

క. మొదల నికారముపై న
చ్చొదవి యకారముగ దీఁదిరొందఁ జెందిది మె
ట్లొడవె సవశ దీనోడయుం
డిదెట్లొడవె పనఁ గుసంధు లివశశినయునా.

క. శ్రుతి స్వరసంధి నకారం
బతిశయముగ నలఁడు నలఁకు నమచో నలఁడు
న్నతఁడు నని యిట్లాది పలికిన
నతతము దుస్సంధియగుం గ్రమ నక్కవులు హరీ (అనంత-4-19-20)

క. పొలయఁగఁ జెప్పాకవిలుఁగొని
యలరమ్ములు చేతఁబట్టి యుంగఁజూఁడు విరా
హులనేయు నేర్పుకడిమిన్
దొలమొలయఁగనిషఁగాకు దోషంబయ్యెన్.

క. ఈతఁడు మృకన్య నగరం
యీతియనంబనిన సుప్తిజంతంబులు కృ
త్యాతిర్త్యాజత్వాయన
జాతిగ నీక్రియలు బొదవు భాషాకృతులన్.

క. వితతసుకవివాక్యంబన
గతమై కవరెూవదంతి కావ్యంబనిన
తక్కృతి నీక్రియఁ బెట్టించిన,
నతిశయమై యుండు సుప్తిజంతంబయ్యెన్.

(భీమ-దోష-23, 24, 25

క. పొలువుగ పొగాడదండలు,
లలనముడిచినన్ మకారలాంఛనుఁ డొందెన్
జలమునఁ జెప్పాకవిల్లన
నలనిడుదలఁ గాకుదోషమందుర్ ముకుందా.

క. నత్వము నసృతస్యపదం
గత్వాయూలఁను నిహత్య కంటకులనతి
భూత్వామెలఁగను నన్నఁగ
విత్వవిదులు దుష్ప్రయోగవిధమందుర్ హరీ.

క. నిక్కమగు సుప్రయోగము
దిక్కృతదురితాయ భగవతేస్తు నమోయం
చక్కదనీకను నమరులు
చొక్కుదురని తిబ్బబంతములఁ గూర్పహరీ.

(అనంత-4-అ-24, 26, 28 ప)

క. అని యిట్టివిశదదోషము
లనఁబనఁ గృతినివియబెండి యతిశయతరమై
చనఁ గొన్నియెడల ధీరుల
మనములరఁగఁ జెప్పిరని మల్లియరేచా.

(భీమ-దోష-84)

క. ఇట్టివి దశదోషములనఁ
బట్టగుఁ గృతులందునివియ భాసురముగఁ జే
పట్టుదురు ధీరులోక్కొక
పట్టున చెందమ్ములలరఁ బల్కవకృష్ణా.

(అనంత-4-84)

ఈపైపద్యంబులయందు సమబద్ధ ప్రయోగము, సమప్రాస ప్రారంభణము, సమవిషయచ్ఛాయ, సమానుకరణము భీమనానంతుల ఛందములందు సమప్రకరణంబులం జక్కఁగాఁ బొడకట్టుచున్నవి గదా! ఇంకనిట్లే సూక్ష్మముగా విచారించినకొలఁది తోఁపఁగలవు.

మఱియు మానిసీకవిరాజ విరాజితములకు మూఁడెడల వళులు, వళ్ళపేర్లు, ప్రాసభేదములు, సీసభేదములు మున్నగు విషయములందు గొంతవఱకుఁ గవిజనాశ్రయమును జూచియే యనంతుఁడు వ్రాసికొనియున్నాఁడని యాయాఛందోగ్రంథముల నొకచోటఁ బట్టుకొనిచూచిన వారికి స్పష్టపడఁగలదు. అందుఁ గొన్నిఁటికి సూచన:- స్వరవర్గ ప్రాదిబిందు సంయుక్త ఎక్కటిపోలిక సరసయతుల పేరులనట్లే భీమనంబూది

యనంతుఁడు గ్రహించి మఱికొన్ని యెక్కువగాఁ జేర్చియుండును. భీమన చెప్పిన షడ్విధశబ్దాలంకార ప్రాసముల ననంతుఁడు చెప్పె. అందు భీమన సుకరప్రాసమును విడిచిపెట్టి యనంతుఁడు చతుష్ప్రాస మను క్రొత్తగాఁజెప్పె.

దుష్కర ప్రాసములోని యుభయగ్రంథముల విసర్గప్రాస సామ్యముం దిలకింపుఁడు—

స్వఃకాంతా సమదోహపీడు, రఃకృతరతిచిహ్నదుష్కరప్రాసంబు (భీమ) దోఃకీలితమణికటకయు, రఃకలితరమాభిరామరంజిత (అనం) సీసములు- కవిజనాశ్రయమున సమ, విషమ, అపకలి, ప్రాస, అక్కిలిప్రాస, వడి, అక్కిలివడి సీసములను సప్తభేదములుఁగలవు. కావ్యాలంకార చూడామణిలో భీమనచెప్పినవి మాత్రమేకలవు. అనంతుఁడు భీమన రచిత సీసప్రకరముతో మఱి మూఁడుక్రొత్తభేదములం గల్పించి మొత్తము పదివిధములుగా వ్రాసె. అవి సర్వతః ప్రాస, వృత్తప్రాస, సర్వలఘుసీసములు భీమన పెద్దన కాలములకు ముందున్న గ్రంథములందు లేక వారియనంతరకాలీనుఁడగు బమ్మెరపోతన కృతియం దుంటచే సర్వతఃప్రాస సర్వలఘు సీసలక్షణము లనంతుఁడు చెప్పినాఁ డని యూహింపనగును. భీమన లక్షణమును బోలియున్న యనంతుని విషమ సీసలక్షణము చూడుడు.

ఈహ నేడుగణములుగను నొవర నగణమొండెఁ ద
త్సాహచర్యమొండె గురుక సహితముగ నొనర్ప ను
త్సాహమయ్యె నిదియునుం బ్రశస్తముగ నొనర్పను
ర్వహితోరుచరిత యాదిని విషమ సీసమై చనున్.
బ్రాలువట్లు లీలనొలిని నిలిపి యా
గణముకాని యొండు గణమునిడక
యభిమతార్థ రచన యభినుత మైయుండఁ
జెప్ప విషమ సీసమొప్పుఁ గృతుల (భీమన)

సాహచర్యమునుర సప్తపవిత్ర వర్గమును సము
త్సాహ మొక్క నొక్క గురుఁడు చరణములు భజింపఁగా
నీహితప్రదాన లీలలెసఁగు కమఠమూర్తి ను
త్సాహరీతులుల్లసిల్ల సంస్తుతింతు రచ్యుతున్
ప్రాసములును పదులు భాసురంబుగనిట్లు
విలసితముగ నాటవెలఁదియుండు
నుత్సుకత నొనర్చి యుత్సాహమదినిల్పి
విషమసీస సమరు విషధితయున (అనంత)

భీమనానంత చ్ఛందంబులందిట్టి పోలికలు కనులకు పసిగాఁబొడ కట్టుచుండ శ్రీసీతాపతిగారట్లు నుడువుట యెంతయు వింతగానున్నదని చెప్పక తప్పదుగదా! సీతాపతిగారు చూపిన యనంతాప్పకవులపోలిక పద్యములు —

అజశివ చక్ర నిరంతరార్చిత పద్మయున్
భుజగకులాధిపతుల్పెఁ బూనినుతింపఁగా
నజయుతినొంది నజాభరార్చితమైచనున్
ఋజువగునుర్వి మనోజ్ఞ ఋమ్యనురాగమై (అనంత)
అజమృడ వాసవసంతతార్చిత పాదపం
కజయుగళున్ హరి నిర్వికారు మనోజ్ఞ నా
ఋజువగు వృత్తమునందుఁ బ్రీతినుతింపఁగా
నజజభరంబులు వొల్పునచ్చిన దిగ్యతిన్ (అప్పకవి)

ఇట్టిపోలికలు పైనా చూపిన భీమనానంతుల పద్యములలో లేవా చదువరులే నిర్ణయించుకొందురుగాక. వీరుఁడు ఇక్కలి పై మనోజ్ఞ వృత్తము ముద్రిత భీమనచ్ఛందమున వృత్తాధికారమునఁ గానరాదు గాని ప్రక్షిప్తపద్యములలో నిదొకటిగా నీయఁబడియున్నది. ఆపద్య మీక్రింద వ్రాయుచున్నను.

"నజజ భర సంకరంబున నిరతి విశ్రమం
బజర మనోజ్ఞమగున్ నయపంచాననకూర్దనగాన్"

ఇట్టిపద్యము భీమనకృతము గాదనుటకుం దగిన కారణము గాన రాదు. ఇదియే భీమనకృతమైన ఛందము నందలి పద్యవైఖరిని మన యనంతుఁడు గ్రహించియున్నాఁ డనుటకు సందేహింప వలయునా? మఱికొన్ని పోలికలు—

క. సరఁగఁగ నిరువదియాఱు
ఖరములకు నగ్గలము చెప్పఁగాఁ బాదములు
ద్ధర మాలావృత్తములై
పరఁగు లయగ్రాహి లయవిభాతి యనంగన్

(భీమన-వృత్త-176)

క. పరఁగఁగ నిరువది యాఱు
ఖరములకును నధికమగుచుఁ జరణంబుల ను
ద్ధుర మాలావృత్తంబులు
బరగు లయగ్రాహి మొదలు బలరుహనాభా. (అనంత-2-180)

భీమన పద్యములో పరఁగు శబ్దము ద్విరుక్తముగా నుంటచే ననంతుఁడు రెండవ పరఁగునకు మాఱు 'బరగు' వ్రాసెను. భీమన లయగ్రాహి లయవిభాతులు రెంటి పేర్లే చెప్పె. లయహారి త్రిభంగు లుంటచే ననంతుఁడు 'లయగ్రాహి మొద' లని మార్చెను.

క. క్రమమునఁ బ్రస్తారమున
ష్టము నుద్దిష్టమును వృత్తసంఖ్య యనంగా
నమరు లగక్రియయును న
ధ్వాయనమర్త్యవ్యయములు దెలుపుదుఁ గృతులన్ (భీమన)

క. క్రమమునఁ బ్రస్తారము...
... ...వృత్తసంఖ్యయు మఱియుం
నమరు లగక్రియయును న
ధ్వములన మర్త్య...దనరు మురభిదా. (అనంత)

గీతభాగల పోల్కెగల కథములు భీమన పద్యము లోనివే.

"ఈపద్యములు రెండు గ్రంథములందున్ను కనబడుచున్నవి. రెండున్ను ఎవరుచెప్పినవో ఏగ్రంథములో ఇవి ప్రక్షిప్తములన వలెనో తెలియదు" అన్నారు సీతాపతిగారు.

భీమన పద్యము ననంతుఁ డనుకరించెనని నామతము. ఇది వాస్తవమని పైని నావ్రాసిన యుభయగ్రంథముల పోలికలనుబట్టి విశదము కాఁగలదు.

ఇంకొక పద్యమును గూర్చి విచారింపవలసియున్నది.
(అనంతుని ఛందమునందు)

సీ. వృత్తంబులకుఁబోలె వెలయు నాల్గడుగులఁ
బ్రాసముల్నిల్పి విరతులునునుపఁ
బ్రాసనీసములగుఁ బక్షిమార్గములట్ల
భాసిల్లు వక్కాలి ప్రాస సీస
మగు మునుగ్రైకొన్న యతి పాదమందెల్ల
నడరిన వడిసీస మనఁగఁ బరఁగు
నర్ధమార్గమునకు యతులు వేఱైచనఁ
జెప్ప వక్కాలివడిసీసమయ్యె.
నవకలికి నిట్లు ప్రాసంబు లవతరిల్లు,
యతులుప్రాసంబు లిష్ట సంగతులనడువ
నదియు సమసీస ముత్సాహ తుదనుగీతి
పరఁగ విషమసీసంబగుఁ బద్మనాథ. (౩-౨౪)
గీ. అగు సమప్రాస సీస మాఱుగులందు
నాలుగింట వృత్త ప్రాస నామసీస
మన్నిచోటులఁ బ్రాసంబు నందెనేని
సర్వతః ప్రాససీసంబు జలజనాథ. (౩-౨౫)
క. సర్వాంఘ్రు సీసమునకు. (౩-౨౭)

"వృత్తంబునకువలె - అన్న పద్యము కవిజనాశ్రయములోను ఛందోదర్పణము లోను ఉన్నది. ఇది సీసభేదముల పేళ్లుగల సీసము; అవకలి సీసమునకు లక్ష్యముగా ఉన్నది. ఇందులో వృత్తప్రాస సీసమును సమసీసమును పేర్కొన్నారు. వీటికి కవిజనాశ్రయములో లక్ష్యపద్యములు లేవు; సీసభేదములను పేర్కొన్న పద్య మే వేరేఉన్నది; ఆపద్యములో ఈ రెండుభేదములు పేర్కొనలేదు. ఈ విషయములన్ని చూడగా ఈపద్యము అనంతునిదే అనిన్ని కవిజనాశ్రయములో ప్రక్షిప్తమనిన్ని ఊహించవచ్చును." అని సీతాపతిగారు వ్రాసిరి.

(పుట 40)

కవిజనాశ్రయమున "వృత్తంబునకువలె" అను పద్య మొకటి మాత్రమున్నది. తర్వాత యనంతచ్ఛందములోని గీతము లేదు. సర్వ లఘుసీసము లేనేలేదు. కాన భీమన సమప్రాస, వృత్తప్రాస, సర్వతః ప్రాస, సర్వలఘు సీసములు చెప్పలేదని తెలుచున్నది సమప్రాస సీసమునే భీమన ప్రాససీసమన్నాఁడు. భీమన వృత్తంబున కను పద్య ములో సమసీసము పేర్కొనఁబడినది గాని వృత్తప్రాసకసీసము పేర్కొనఁబడినదా? " "వృత్తంబునకువలె వెలయు నాల్గుచరణముల వెసఁ బ్రాసములు నిల్పి విరతులనుపఁ బ్రాససీసములగు" అన్నది వృత్త ప్రాస సీసమని సీతాపతిగారి తలంపై యుండునేమో? ప్రాససీసమని లక్షణమునఁ బేర్కొనఁబడియున్నదే. దీనినే వృత్తప్రాసమని వ్యాఖ్యా నించిన (నాల్గుచరణములఁ బ్రాసములుండుటచే) ననంతుని మతంబునను వృత్తప్రాస సీసము కావుట తప్పదుకదా! అట్లైన మఱల వృత్తంబు నకువలె నను పద్యము తరువాతి గీతములో 'నాలుగింట వృత్తప్రాస నామసీస' మని వ్రాయునేల? వృత్తప్రాస సీసము చెప్పఁబడిన పద్యము భీమనచ్ఛందములో లేదు. వృత్తంబునకువలె నను పద్యములోనే వృత్త ప్రాససీసము పేర్కొనఁబడినట్లు సీతాపతిగారు వ్రాయుట వింతగా

యున్నది. సమసీసమునకు లక్ష్యము కవిజనాశ్రయములో లేదట. 'వృత్తంబునకువలె' యను పద్యమే సమసీసమునకు దున్నది. ఇది యుపకలి సీసమునకు లక్ష్యముగా నున్నదని వారు వ్రాసిరి. "అపకలికి నిల్లు (అర్ధమార్గమునకు) ప్రాసంబు (చేత్రై) లతికయుల్లు" ననికదా యాపద్యమందే లక్షణము చెప్పఁబడియున్నది. అలక్షణ మీపద్యమున నించుకయు సమన్వయింపదే.

భీమన వృత్తప్రాససీస నామమును చెప్పఁడలేదనియు సమసీసమునకు లక్ష్యము రచించినాఁడనియు నేర్పడినది. "సీసభేదములను చెప్పిన్న గద్యలో నీ రెండుభేదములు చెప్పఁడలేదు" అని సీతాపతి గారు. ఈరెండనఁగా వృత్తప్రాస సమసీసములు.

వృత్తంబునకువలెనను పద్యమున వృత్తప్రాససీసమును చెప్పినియున్నఁగదా భీమన మఱి గద్యలో దానిం జెప్పఁడనుట? ఇఁక సమసీసము - భీమన సీసంబులు విషమ సమసీసంబులని రెండు తెఱంగు లయ్యెననియు, మఱి సమసీసములు నేను దెఱంగు లయ్యెననియు గద్యములో రచించె. ఇట్లగుటచే సమసీసమునొక భేదముగ గ్రహింప వలయు. విషమసీసములు రెండు, సమమున నైదు క్రొత్తభేదములు కలిపిన నేడగు సీస సామాన్యలక్షణము తొలుత రచింపఁబడియున్నది. అదియే సమసీస లక్షణము. కవిజనాశ్రయ పాఠములో నేది కవి రచితమో నిశ్చయముగాఁ జెప్ప వీలులేదు. అందే వృత్తంబునకు వలె యనుపద్యము పిదప నొక ప్రతిలో "ఈ క్రమసీసము, పదిసీసము, అక్కిలి పడి సీసము, అపకలి సీసము, సమసీసము అనఁగా నాలు తెఱంగులయ్యె" ననియుఁ బిదప విషమ సీసపద్య లక్షణముగలదనియు 67 పుట యడుగున ముద్రితమై యున్నది. ఈగద్యము నాయూహకుఁ గేలూఁత యొసఁగుచున్నదిగదా!

‘వృత్తంబునకు వలె’ నను పద్యమున ప్రాస, అక్కిలిప్రాస, వడి, అక్కిలివడి, అవకలి, యతి, విరమము లేకను, ‘అగు సమప్రాస’ యను పద్యమున సమప్రాస, వృత్తప్రాస, సర్వతఃప్రాసములు మూఁడును, సర్వలఘు వొకండును, చేర్చి 11 సీసములగును. అనంతుఁడు చెప్పకున్నవి 10 సీసములే కదా. అనంతుని పద్యములను బట్టి చూచిన ప్రాససీస వృత్తప్రాస సీసములు రెండొకటియేయని తెలియుచున్నది. "వృత్తంబునకువలె వెలయు నాల్గుయుగులఁ బ్రాసముల్నిల్పి విరతు లనువఁబ్రాస సీసములగు; నాలుగింటఁ (ప్రాసములు) వృత్త ప్రాస నామసీసము." ఛందోదర్పణముద్రితప్రతిలోఁ బ్రాస వృత్త ప్రాస సీసములున్నవి, ప్రాససీసమున 6 చరణములందుఁ బ్రాస మున్నది గాన ‘అగు సమప్రాససీస మాలుగులందు’ అను ననంతుని లక్షణమును బట్టి యది సమప్రాససీసమే యగు. అట్లేఁ బ్రాససీసమను పేరితోఁ బ్రత్యేక పద్యము లేదనవలసి వచ్చు. కాన నీపద్యము అనంతునిది కాదనవలసియున్నది. దీనికిఁ బాఠాంతరము లేవేని కలవో! సీతాపతి గారుపోద్ఘాతమునఁ బ్రాససీస మనుదానినే సమప్రాస సీసమని సీసముల వివరణపట్టికలో (పు-88) వ్రాసియున్నారు. అప్పుడు ‘వృత్తంబునకు......ప్రాస సీసములగు’ అనుభాగము వ్యర్థమే యగునుగదా!

భీమన యొకసీసము రెండు సీసభేదములకు లక్ష్యములుగా నొప్పఁగెను. పాఠంబు నాలుగు పాదములఁగాఁజేసి (భీమ-బాల-15) యను పద్యమవకలి సీసమునకు మాత్రము లక్ష్యముగా ముద్రింపబడి యున్నది గాని యందు ‘నిప్పాట సమసీసములు చెప్పఁడమరంగ’ నని యు ‘అవకలి సీసమిప్పాటఁ జెప్పఁబనిచె’ ననియుఁ గలవుగాన సమావకలి సీసద్వయంబున కది లక్ష్యమని తెలియుచున్నది. భీమన మతమున సమసీసము నొక భేదమే. కాన విస్తరంబుతోఁ బనిలేదు. ‘వృత్తంబు

నకు వలె' అను పద్యమందలి ప్రాసక్కలి ప్రాససీసములు వడి యక్క-లివడి సీసములు, అవకలి సమసీసముల లక్ష్యము లొకటికొంట నొకటి చెప్పఁబడినవి. అట్లే లక్ష్యములందును మూఁడు జంటలు క్రమము తప్పక కూర్పఁబడియున్నవి. కావ్యాలంకార చూడామణిలోను భీమన ప్రోక్త సప్తవిధ సీసములే యున్నవి. ఒక్కొక్క విధమునకు నొక్కొ-క్క సీస లక్ష్యమందున్నను భీమన జంటలలోఁగల పూర్వాపర సీసభేదముల క్రమము తప్పక యుందున్నది. ఈ విషయములన్నియుఁ జూడఁగా వృత్తంబున కను పద్యము భీమన చేయనిదియు, ఛందోదర్పణములోనిది గ్రహింపఁబడినదనియు నూహింపవచ్చు. అనంతుఁడా పద్యముతో మఱి రెండు పద్యములు చేర్చియుండును. కాకున్న ఛందోదర్పణమున నీపద్యము ప్రక్షిప్తమై దీనికిమూలము మఱే యితర పద్యమైనా యుండవలయు ననక తప్పదు. ఇఁక నొకటి విచారింపవలయు. వృత్తంబునకువలె నిత్యాది పద్యంబులచే ననంతుఁడు 11 సీసములు చెప్పిన వాఁడగునని పైనిం జెప్పితి. 10 సీసములే యనంతుఁడు చెప్పినట్లు లక్ష్యములవలనఁ దెలియవగుచున్నది. 10 సీసములకే యా పద్యార్థమెట్లు సరిపడునో మఱియది భీమన మతమునకెట్లు పొసఁగునో యించుక వివరించెద. “వృత్తంబునకువలె నెలయు నాల్గుగుల పెనఁబ్రాసములునిల్పి విరతు లునుపఁబ్రాస సీసంబగు” (భీమన) క్రింద గీతలుగల పదముల యేకవచన ప్రయోగమును గమనింపుఁడు. వృత్తమువలెఁ బ్రాసముగలది ప్రాససీసమని యర్థము. భీమన మతమున సీసభేదములలోనిది యొకటి. “వృత్తంబులకుఁబోలె నెలయు నాల్గడుగులఁ బ్రాసముల్నిల్పి విరతు లునుపఁ బ్రాససీసములగు. (అనంత,) ఇందలి బహువచన ప్రయోగము దిలకింపుఁడు. సీసము లుపజాతులు. వీనికి వృత్తనియమము లేదుగదా. అట్లయ్యు వృత్తంబులకువలెఁ బ్రాసయతు లునిచి వ్రాసినఁ బ్రాససీస నామకంబులగును. అప్రాస సీసాం

తర్కైకమూలే తరువాతఁ జేర్పఁబడిన యక్కిలి ప్రాసనీపాదములని యనంతుని యర్థము. ఇట్లుండఁ బ్రాసనీసంబగునని యేకవచనపుటర్థమునూహించి యిదియొక ఛందమని యర్థముచేయుటచేత నీపొరబాటు సంభవించియుండునని తలంచెద.

అనంతుఁడు భీమనచ్ఛందంబునుండియే కాక కావ్యాలంకార చూడామణి నుండియుఁ గొన్నిపద్యములఁబోలి రచించినాఁడని యీ క్రింది పోలికలంబట్టి విదితము కాఁగలదు.

అనంత— స్త్రీరూపారున్ ఘోరాఘారీ.
పెద్దన— స్త్రీరూపారున్ గారూపారున్.
అనంత— భుజంగ ప్రియాతాఖ్యఁ బూరించుచోటన్...
అజస్రంబుగాఁ గూర్చు యాద్యంత్యమొప్పన్.
పెద్దన— భుజంగ ప్రియాతంబు పొందారు నందం
బజస్రంబుగా నయ్యయాయంబులొందన్.
అనంత— భారసవంబుల నొప్పఁబన్నగరాడ్యతిన్
సూరిజనంబులు సెప్ప సుందర వృత్తముల్.
పెద్దన— భారసవంబుల నొప్పఁ బద్మజవిశ్రమం
బారఁగ సుందర వృత్తమై బుధవర్ణ్యమై.
అనంత— మందాక్రాంతన్ మభనతతగా మండితాకాయతుల్గాన్
పెద్దన— పొందందంబై మభసతతగా భూషితంబై తనర్చన్
మందాక్రాంతాహ్వయమగు శివామండవిక్రాంతిచేతన్.
అనంత— జసంబులు జసంబులున్ యలగసంగతిన్ సాంగమై
పొసంగ నమృతాంశుభృద్యతులు పొందఁ బాదంబులై.
పెద్దన— జసంబులు జసంబులున్ యవనిమత్త రూపంబులై
పొసంగఁ బృథివీ సమాఖ్యయగుఁ బూషవిక్రాంతితోన్.

మఱియు నొక్కేవృత్తలక్షణములు రెండుగ్రంథములందు నొక్కే పాఠములతో వ్రాయఁబడియున్నవి. అందుకొన్ని—

సరసిజము (అనం) పాలింబిల్లంగో లోకచేతన్.

(పెద్ద) చాళుక్యత్మా పాలవరేణ్యా.

క్రౌంచపద (అనం) అంచిత లీలన్నిత్తించిన శౌరిన్.

(పెద్ద) అంచిత మయ్యెం గ్రౌంచపదాఖ్యన్.

లయహారి - (అనం)-పదునొకఁడు నగణములు గదిసి సగమెనయు
భువి విదితముగ బుధులు పలుకుదురు లయహారిన్.

(పెద్ద) - పదునొకఁడు నగణములఁ బొదలి సగణము గురువు
మృదుల పదరచనఁదగి పొందవి మితి వ్రాలన్
ముద మెసఁగు సభల నని చదువుదురు కవివరులు
హృదయముఁ జతురతలు గదుర లయహారిన్.

ఇంకను మానినీ కవిరాజవిరాజిత యుతులు, సీసభేదములు మున్నగు వానినందనంతుఁడు పెద్దనంబాడి కూడ రచించెనని తోఁచుచున్నది.

(2) గ్రంథప్రచారము - 'ఇంబు' అనే ప్రయోగమునకు ఆ ఆదర్శము (రాఘవపాండవీయాదర్శవాఖ్య) లోనే "ఇంబడరఁగా భజసనంబులని యనంతుని ఛందఃప్రయోగము" అనికూడా ఉన్నది. ఇది అప్పకవీయములో లయగ్రాహి లక్ష్యలక్షణ పద్యముగా కనిపించుచున్నది; గాని ఛందోదర్పణములో కానరాదు. అయితే అప్పకవి "పదునేడవ శతాబ్దమధ్యమునందుండిన లక్షణవేత్త" అని వీరేశలింగము పంతులుగారు వ్రాసినారుగదా; అప్పకవిపద్యమును ముద్దరాజు రామన ఎట్లుదాహరించియుండును? - అని సీతాపతిగారు వ్రాసిరి. (పుట 10)

రాఘవపాండవీయాదర్శములో 'ఇంబడరఁగా భజసనంబు' లక్ష్య సంబంధమై లేయున్నది. ఇది ఛందోదర్పణమున లేదనుట

(4) ప్రాసము - "అనంతుఁడు చెప్పక విడిచిన మరియేడు విశేషములు అప్పకవి చెప్పినాఁడు. ఈ ప్రాసములలో కొన్ని అనంతునికి పూర్వము ప్రసిద్ధులయిన కవులు వాడినారు గనుక కొంతవఱకు అతని పరిశీలనలో లోపమున్నదని చెప్పక తప్పదు" అని సీతాపతిగారు విరచించిరి.

నేఁడిన్ని సాధనసంపత్తులున్నను సమగ్రముగా వ్యాకరణచ్ఛందో విశేషములను బరిశీలించి వ్రాయువలవిగాకున్నది. ఎంత పరిశీలించినను యింకను నేమూలనో విడిచిపోయినని యుండును. అనంతుఁడు చాలవఱకుఁ బరిశీలించియే రచించె.

అప్పకవి చెప్పిన 7 విశేషములు :—

* 1. వేఁడు-వండ్లు, "చూడగ లకార రేఫలఁ గూడు డకారంబు చను" నని లక్షణమును "వాఁడి మరగి బ్రతుకు వాండ్రిలవ్రేతలు... ... వండుకొఱకు వింత యిండ్లకుఁబోక" మను లక్ష్యమును అనంతుఁడు వ్రాసెను. డలసంయుక్తమునకు డకారమునకుఁ బ్రాసము చెల్లునని లక్షణమందు, 'వండు - ఇండ్లు' అను లక్ష్యమందుఁ గలవు. 'వాఁడి - వాండ్రు' అనుచోట సరసున్నకు నిండుసున్నకు మైత్రియున్నది. కావున 'వేఁడు - వండ్లు'కు మైత్రి క్రొత్తగాఁ జెప్పవలసినది లేదని తెలియుచున్నది. ఇదిచెప్పలేదని శ్రీ సీతాపతిగారుదాహరించుట సరిగాదు.

2. లోక - భాషాక్ష్మ ; క్ష్మలోని 'క్ష' 'క్ష్మ' వంటి ప్రాణి హల్లేకాని సంయుక్తముగాదు. దీనికి వేఱే లక్షణవిధాన మనవసరము.

3. నవలకు, (7) లడలకుఁ బ్రసిద్ధకవి ప్రయోగములు గానరావు. మఱి లడలకు రూపాంతరములున్న ప్రయోగాలే గానవచ్చెడి. (చిలుకలు - చెడలు)

* ఈసంఖ్యలు సీతాపతిగారి రచన ననుసరించినవి.

౪. తమ్ములు - భక్తిమ్మురహర ; తమ్మని లకారాంతముల కుమొక్కనసించును సన్నయప్రయోగముగలదు.

౫. దధ, ంఠ - ంథ ; గాదన కిట్టి పాట్టి యుపకారము తత్కాల జేతవిప్రసంబోధనఁ జేసిచేసె (నన్నయ) దీనికి విప్రసంపాదనేత్యాది పాఠాంతరములు గలవు.

దీనికిఁ దిక్కనాది ప్రయోగములు గలవు.

౬. లఘ్వలఘు యకార ప్రాసము - ఇది సంధిగత ప్రాసము నఁజేరుటచే వేఱుఁగా జెప్పనక్కఱలేదు. కాని యనంతుఁడొక వకారమునకే సంధిగత ప్రాసమున సభ్యనుజ్ఞ నిచ్చియున్నాఁడు. ఇందు ౪, ౬ మాత్రి మనంతుఁడు పరిశీలింపక వదలెనని చెప్పవచ్చును.

(౫) యతిప్రాసములు - వీనింగూర్చి శ్రీ జయంతి రామయ్య పంతులుగారి వాక్యములు (చూ. కవిజనాశ్రయ పీఠిక) సమీచీనములుగా నున్నవని నాయభిప్రాయము.

వానిపై సీతాపతిగారి యాక్షేపము- "యతిప్రాసముల నియమములను త్యజింపవలయునని గాని త్యజించరాదని గాని శాసించి నిర్బంధించకూడదనియు... ... నాయభిప్రాయము ఈనియమములు శబ్దాలంకారములవలె ఐచ్ఛికముగా వాడుకోవచ్చును. లేదా ఇవి విడిచిపెట్టి... ... రసవంతములుగా కావ్యములు చెప్పవచ్చును. సంస్కృత శ్లోకములకు తెలుగు పద్యములలో ఉండవలెనన్న నియమములు లేవు. అంతమాత్రాన కాళిదాసాది మహాకవుల కావ్యములకు ఏమిలోటు కలిగినది? వాటికంటె తెలుగు కావ్యములకు వళ్లవల్లను ప్రాసముల వల్లను వచ్చిన ఘనత ఏమి" (౮౬-పుట)

ప్రాచీనులు నియమించిన నియమములను త్యజింపవలయునను వాదమున కర్థము లేదని నా మతము. త్యజింప

రాదనియేల శాసింపరాదో? శబ్దాలంకార ప్రాసము ఐచ్ఛికములుగావచ్చు, వడిసీసాదు లైచ్ఛికము గావచ్చు; యతి ప్రాసము లైచ్ఛికములగునో? ఆలైచ్ఛికములన్న, నీక భాషాప్రయోగాదులు, వృత్తగణాధిరచనలు సర్వమైచ్ఛికమే యనవలసివచ్చును. తరువాత దేనికి నియమము. ఎవరిమట్టుకు వారే - ఎవరికి వారే యమునాతీరే - భవతు; కన్నడమునఁ బ్రాసము, తమిళమున యతి ప్రాసములు లేవా? సంస్కృతమున లేనంతమాత్రమున మనమువానికి స్వస్తిచెప్పవలసినదేనా? సంస్కృతమున లేకపోవుటచే నేమిలోటు లేదుగదా? తెలుఁగున నుంటచే నేమియు లోటులేదు. ఆయాభాషా ఘనత దానికున్నది. యతిప్రాస నియమము సంస్కృతభాషకంటె విలక్షణముగా నుండుటయే మన తెనుఁగునకు ఘనత. యతిప్రాస నియమము వదలక నన్నయనాఁటినుండి నేఁటివఱకు వ్రాయుచున్న కావ్యములు రసవంతములు కావా? తిక్కనాదుల కావ్యములందు యతిప్రాస నియమమున్నదిగదా? సంస్కృతకావ్యములకన్న వీరి కావ్యములు రసవత్తరములని విజ్ఞులనుచున్నారే.

మఱియు వారే యిట్లువ్రాసిరి. 'శబ్దస్వరూపము నిర్ణయించుట కత్యంతోపయోగకరములని రామయ్యపంతులుగారి అభిప్రాయము. వడి ప్రాసములు లేకపోయినా సంస్కృత భాషాశబ్ద స్వరూపము వేద కాలమునుండి నేటికిని ఎక్కువ చక్కగా నిర్ణయించవచ్చునుగదా.''

సంస్కృత భాషయందుఁ బాణినీయాదులవంటి బృహద్వ్యాకరణము లుంటచేతను, వేదవేదాంగాదులు శ్రుతులగుటచేతను శబ్ద స్వరూపము చక్కగా నిర్ణయింపవచ్చుఁగాని, తెనుఁగున నేఁటి దనుక నట్టి వ్యాకరణములు మచ్చునకేమి పుట్టమిచేతను. సంస్కృతమందువలె శ్రుతిపరంపరగా రామిచేతను బూర్వము పుట్టిన నేఁడుపుట్టిన నేఁడు పుట్టుచున్న ముందు పుట్టఁగల తెనుఁగులక్షణ గ్రంథములు ప్రాచీన గ్రంథములలోని వళిప్రాసగణముల సాధనమూలవల్లనే రచియింపనై

యుంటచేతను, వళిప్రాసములఁ ద్యజింప వీలులేదు. సంస్కృతము వ్యాకరణమునకు లొంగిన భాషనై వ్యవహారభ్రష్టమైనదిగాన నాఁటికిని నేఁటికిని మాఱకయున్నది. తెనుఁగు జీవద్భాషగాన క్షణక్షణము మాఱుచుండును. ఇందు శబ్దస్వరూప నిర్ణయమునకు వళిప్రాసములకు మించిన సాధనము లేదు.

"ఆంధ్ర వాఙ్మయాభివృద్ధికి నియమములు బాధకములుగా నుండియుండక పోయినవని రామయ్యగారి యభిప్రాయము. నన్నయ తిక్కన మొదలయిన మహాకవులు నియతము వడిప్రాసముల కొఱకు పొల్లుమాటలు వాడుక చేసినట్లు వందలకొలది ఉదాహరణములు చూపింపవచ్చును." అని సీతాపతిగారు వ్రాసిరి.

ఒక్కొక్క భాషలోఁ గొన్ని నియమములుండితీరును. వానికి లొంగి తదనుగుణముగా రచియింపవలసినవారు కవులు. తన్నిమిత్తము కొన్ని సందర్భములందుఁ బొల్లుమాట లుపయోగింపవలసివచ్చును. గద్యముగా వ్రాసికొన్నచో నే నియమము లేదు. వళి ప్రాసములు నిర్బంధములన్నచో గణములుగూడ నంతో నిర్బంధములుగావా? ప్రారంభించిన పద్యమున మనము కొన్న శబ్దము వేయవలయునన్నచోటనే యట్లు వ్రాయ వీలుండదు. కాన గణములు వళిప్రాసములవంటి నిర్బంధ విధానము లేకదా. అంతయేల; యతిప్రాసనిర్బంధములు లేని సంస్కృతభాషయందుఁ గూడఁ బద్యములందుఁ బదములను గ్రమముగాఁ గుదుర్పలేక దూరక్లిష్టాన్వయ రచనలు సేయుట, తుహి చవైఆదీత్యాద్యసాఖ్యాక నిరర్థకపదము నెక నెడఁ గూర్చుట మన మెఱుంగనిదిగాదు. దీనికిఁ గారణము గణనిర్బంధమేకదా. ఇట్టి వాదముచే నింకఁ బద్యరచనగూడ మానవలసివచ్చు. ఈనియమములు వలదనుకొనువారు గద్యమున రచన సాగింపవచ్చునని నాయభిప్రాయము.

† తుహిచస్మహా వై పాదపూరణే - అమరము.

(౬) క్రౌంచపదము :—

అంచితలీల నిమ్రించిన శౌరిన్ మారిదిభవరిమితయతులో సంగూడన్
నుంచి రచింపఁ గ్రౌంచపదంబై పెంపగు భమసభనన ములనయ
మొందున్ (ఛందోదర్పణము.)

గణములు - భమసభననవయ - ఇది ౨౪ ఛందములో బుట్టిన వృత్తముగానున్నది. పూర్వార్ధమునఁ బ్రాసయతి యుత్తరార్ధమునఁ బ్రథమాక్షరముతో మైత్రిగల రెండు యతులుగలవు. ఇట్టి లక్షణమే భీమన విన్నకోట చిత్రకవి పెద్దనాదులు రచించిరి. తిక్కన యిట్టి లక్షణవంత మగు పద్యమే రచించె. అప్పకవి పూర్వార్ధమునఁ బ్రాస విశ్రమము వదలెను. వన్నెకోడుఁడు ప్రాసవిశ్రాంతియు, ద్వితీయార్ధమున యతి ద్వయముంచెనుగాని ప్రథమాక్షరములో నాయతులకు సంబంధము లేదు.

“చంచుల నాస్వాదించుచు లేఁ దూం -
డ్లకరువు ప్రియులకు - నలఁదుచు మైరో.”

ఇందుఁ బ్రథమార్ధమునఁ బ్రాసనియమము, ద్వితీయార్ధమున యతినియమముగలవు సీసమునందువలెఁ బ్రథమాక్షరమునకు ద్వితీయార్ధయతులు సంబంధపడకున్నవి।

సంస్కృతమున నీక్రౌంచపదము ౨౫ ఛందమునఁబుట్టి నట్లున్నది. తెనుఁగు నందలి రెండు కడపటి గురువులు సంస్కృతమున నగణముగానున్నది సంస్కృతమున కలిప్రాసములు తెనుఁగునందు వలె లేవుకదా.

సీతాపతిగారు చూపిన సంస్కృత క్రౌంచపద లక్షణము—

“ క్రౌంచ పదా భ్మౌస్సౌనన నాన్గా విష్ణుశరవసుముని విరతిరిహ భవేత్” — ఈలక్షణ ప్రకారము 5-5-8-7-యతి స్థానములని తెలియుచున్నది.

క్రౌంచ పదాభ్యాం స్యాదన నాగ్గా — అనియుండవలయు-ఛందోదర్పణోపాఠ్యాతమునఁ బైవున్నట్లేయున్నది ; అప్పు డౌర పాటించె.
తెనుఁగున 10-18 పై మాత్రికే యతులు చెప్పఁబడెను. మరికొద పట్టిది పాదాంతమును తెల్పును. సంస్కృతమున నొక పాదాంతమును దరువాతి పాదముతోఁగలుపరాదని విరతి యుండవలెనని దానియర్థము' మనకట్టి నియమములేదు. అక్షర మైత్రి ప్రధానముగాఁగల మనయతికి దానితో సంబంధములేదు. ఇది మొదట కే తర్వాత యతిరీతిగలదు. అందులకే కాఁబోలు మనవారు కే తర్వాతనే ప్రాసయతి పాటించినారు. కన్నడమునఁ బైసంస్కృతలక్షణలక్షిత పద్యమే గ్రహింపఁబడినది. అందుఁ బూర్వార్ధమునఁ బ్రాసయతి గలదుగాని, వారిమతమున యతి లేదుగాన నుత్తరార్ధమున యతులు చెప్పఁబడవు.

ఇందు మరొక్కయంశము గమనింపఁదగ్గది ; వృత్తరత్నాకరమునఁ గ్రౌంచపదలక్షణము సీతాపతిగారు వ్రాసినట్లు గాక ౧౧౪ క్రిందిరీతిగా నున్నది— "క్రౌంచ పదాభ్భౌభగానస నానగాముని శరవసుశర విరతియుతా"

గణములు- భత భర స స స న గ ; యతులు- 7, 5, 8, 5.
వృత్తరత్నాకర వ్యాఖ్యాతలలో నొకఁడగు నారాయణ పురోహితుఁడు పై పాఠమే గ్రహించి వివరించి యీక్రింది యుదాహరణము నొసంగెను.

"పాండుసుతేభ్యో మహీంతు నరేంద్ర దేహి శమని మతరతపరకలభృత।
నైవహి చేత్త్వంరణాయ కురుష్వబుద్ధిమతుల విపుల ధనురసిబలైః ।
యాదవనాథే తదేతి గిరై వమహావదతి సదసిర్యుధి సరపతిః ।
క్రౌంచపదా క్రాంతగాంచ ధరాం నవాత్రి జితతి మతిరితినగిరమదాత్।
పై లక్షణమునకే లక్ష్యము సరిగానున్నది.

శ్రీనాథుఁడను మఱియొక వ్యాఖ్యాత క్రౌంచపదలక్షణ మిట్లు గ్రహించినాఁడు— "క్రౌంచపదాభ్మౌ స్సౌననానగా విషుశరమునివసు యతిరిహాభవేత్" - (భమసభననననగ)

సీతాపతిగారు 'క్రౌంచపదాభ్మౌసననాన్గా' విషు అనుచోట '1' అను గుర్తించుటకుఁ గారణము దెలుపలేదు.

క్రౌంచపదవిషయమున నిట్లు సీతాపతిగారిలక్షణమునకును వృత్తరత్నాకరలక్షణమునకును దద్వ్యాఖ్యాతృలక్షణమునకును దెనుఁగులాక్షణికుల లక్షణములకును మతభేదములున్నవి. వీనింగూర్చి యింకను శోధింపవలసియున్నది.

ఆనందరంగరాట్ఛందము దీనిని బంచశరవృత్తమని పేర్కొనుచున్నది.

'మిం చిన రుద్రప్రాభవ బందొమ్మిటను యతితగి మెఱసిన యుండెన్,
బంచశరంబై రంగనృపాల ప్రభుతిలక భమసభ నసన యూర్తిన్."

భీమన ఛందమున 'పంచశరాభాయుంచితపుణ్యా' యను లక్షణమును జూచి పంచశరవృత్తమన్నాఁడేమో. రంగకవియు నప్పకవివలెఁ బ్రాసయతి యుంచలేదు.

త్రిభంగి:—దీని లక్షణములో నచ్చు తప్పులతో నున్నదని విన్నచోట పెద్దనాప్పకవులు చెప్పిన చొప్పునఁ గొంతకూర్చి సీతాపతిగారు తమ యుపోద్ఘాతమున వ్రాసిరి వారిపాఠమునఁ గొంతభాగము.

న న న న న న స న + లును భ మ స గ లును + జనరి నటి పఁ గణంకన్ నలువంకన్ బెంపు దొలంకన్.

మునుకొని నఖ మూఖ + మున వెడఁ గతలుపఁ + జనుగము

నొప్పగు వీణల్ సెరజాణల్ వేలుపు గాణల్.

అచ్చుప్రతిలోని పాఠము:—

న న న న న న న న + న (భ) మ స గ లను + దనరి నటింపఁ
గణించె నలువంకం బెంపు దొలంకన్,
మునుకొని నభ మఖ + ములు వెడఁ గదలంపఁ + బను గడు
నొప్పగు వీణ నెర జాణ శ్వేలంపు గాణల్,
వనరుహజనితుని + తనయులు మొదలుగ + ఘనమతు
లావట తోడ స్తుతి చూడ స్వాన్మనిఁ జూడన్,
వినఁగలిగిన నది + జననము ఫలమని + మునిజను లెంచు
శుభాంగుఁ డగుభంగిం జెప్పఁ ద్రిభంగిన్.

ఈ త్రరార్థ మనుసరించి చూచిన యతులకు మాఱు ప్రాసయతులే యుండవలెనని తెలియుచున్నది. ఇతర లాక్షణికు లట్లే చెప్పిరి. అచ్చు ప్రతిలోని పద్యమునఁ జెప్పఁబడిన గణము లా పద్యమున్న వైఖరికి సరిగానే యున్నది. సీతాపతిగారి సవరణకును ముద్రిత ప్రతి పాఠమునకును బ్రధానముగా నొక గణమందే భేదము. 'కణంకన్' అని పఠించిన 'కన్నలు' భగణమగు; 'కణంక' అని పఠించిన 'కనలు' నగణమగు భీమన త్రిభంగి క్రొత్తగానున్నట్లు నాచనసోముని త్రిభంగికూడఁ గొంత విలక్షణముగా నున్నదని యేల యొప్పుకొనఁ గూడదు ?

* న న న న లను న న భ మ లను స గ యుక్తములైనన్ మృదువైనన్ బ్రస్తుతమైనన్ - అని భీమన. ఇందు న గణ ద్వయము లోపించి యున్నది.

అచ్చు ప్రతిలోనున్నట్లే యుంచి ప్రథమ ద్వితీయ పాదముల లోని యతి స్థాన స్థితి పదముల నించుక సవరించిన సరియగునని తలంచెద; సవరణ:—

"న న న న న న న న + లను న మ స గ లను + తనరి నటింపఁ
గణించె నలువంకం బెంపు దొలంకన్,
మునుకొని నభ మఖ + మున వెడ......(తక్కినవి ముద్రిత
ప్రతి పాఠములోనివి.)

(7) టిప్పణి:—

సీ॥ ఒక్క- నెలవున నెనిమిది యొకట నాల్గు
రెండి లఘు వెక్కినవి నాల్గు వీనిలోన
నగణ పునరుక్తి నొక్కటి దిగిచె నాల
దొంటి పదునాల్గు నిరువది తొమ్మిదింట (ఛందో-1-20.)

దీనికి సీతాపతిగారిట్లు వ్రాయుచున్నారు. "ఈ పద్యములో నాల్గవపాదము చక్కగా అర్థముకాలేదు. 'నగణ పునరుక్తి నొక్కటి దిగిచె' అంటే చంద్ర గణములు ప్రస్తరింపగా కడపటి ||||| (న ల లము) ఒక లఘువు తక్కువగా రెండవనగణములని అర్థము కావలెను. 'ఇరువది తొమ్మిదింట' అంటే అర్థము పొసగలేదు." పై పద్యమునకు సీతాపతిగా రూహింపఁ గడంగిన యర్థము సరిపడదు. అందులకు సరియగు నర్థము దెల్పెద. ఈ పద్యము గణాష్టక ద్వ్యక్షరగణ సూర్యేంద్ర చంద్రగణములు దెల్పిన తరువాతనున్నది. ఇది యన్నిగణములు చేర్చివచ్చిన సంఖ్యను దెల్పును

ఒక్క- నెలవున నెనిమిది - మ య ర స త జ భ నలు- 8
ఒకట నాల్గు - గగ, లల, హ, వలు 4

రెండి లఘు వెక్కినవి నాల్గు - సూర్యేంద్ర గణప్రస్తారమున మొదట లఘువున్న గణములకు రెండియు ముందు లఘువున్న గణములకు రెండియు ముందు లఘువులుండవలయు. అట్టివి నాల్గు - సూర్యగణముల నగణము, ఇంద్రగణముల నల, నగ, సలలు - మొత్తము. నాల్గు - వీనిలోన నగణ పునరుక్తి నొక్కటి దిగిచె - గణాష్టకమందు న గణమున్నది, సూర్యగణముల నగణమున్నది. నగణ పునరుక్తిని దీసివేయవలయును. (4—1) 3

దొంటి పదునాల్గు చంద్రగణములు. 14

ఈ 29 గణములయందే నాల్గైదుమాత్రాగణములు పైన అంతర్భవించును. ఏకాక్షరగణద్వయమును జేర్చి 31 అన్న బాగుండును. గ-ల- వీనిని ప్రత్యేక గణములుగా ననంతుఁడు చెప్పక యివి గణము లకు మూలభూతంబులగుటచే 29 లోఁ జేర్పక [illegible]

ప్రథమాశ్వాసములలోని 21–22 పద్యముల కర్థము సంశయముగా నున్నదని మూలములోఁ బుట యడుగున ముద్రితము. సీతాపతిగారు శరవస్తువారి ప్రతిలోని పద్యములను జూచి వాని యర్థముస్పష్టముగా నున్నదని తెల్పిరి. కాని యచ్చుప్రతిలోనివే స్పష్టములుగా నున్నవని క్రిందఁ జూపెద.

జగణము నలమగు, గ (ల) గములు
భ (వ) గణములగు, గలము నగణభావంబుఁ గనున్
గ గ ము భ గ ణ స గణములగుఁ,
ద గణము స (భ) ల మగును సంయుతముఁ దీర్చినచోన్

వివరణము:—

IᴗI-IIII, ᴗᴗ-ᴗII, ᴗI-III, ᴗᴗ-ᴗII-IIᴗ,
ᴗᴗI-IIᴗI-(ᴗ^{I}II).

గ (ల) గములు భ (వ) గణములగు = గలములు వ గణము లగు నను పాఠము సరిపడదు. గలమే వగణ నామాంతరము కలది. గ గములు భ గణములగు నను పాఠ మంగీకరింపవచ్చుఁగాని పునరుక్తిగా మూఁడవ పాదమున గగము భగణ నగణములగునని కలదు గాన గగములు గణములగు నను పాఠము సరియగునేమో! లేదా 'గ గములు భ గణములగు' నను పాఠమేగ్రహించి, మూఁడవ పాదమున 'గగము హ గణ న గణములగునని మార్చుకోవలె. నాల్గవ పాదములో నలమన్న భలమన్న బాధకముగాదు. 22 వ పద్యము పైపద్యమున కుదాహరణముగా నుండును. అన్నిటికం దుదాహరణములు లేవు. నడుమ నే పద్యమేని లోపించెనేమో. సీతాపతిగారు మార్చిచూపిన 'మొగిభులు నలమగు' అను పద్య చతుర్థపాదమున (తగణము వాకిల్లుభలము వాకిభులనఁగన్) యతి భంగమేర్పడుచున్నది. నాపాఠ మిఁక క్రిందిది. నిజమైన పాఠ మూహించి రచించుట కష్టము.

"మొగిభులు నలమగు, నిటులన నగణము, హగణమగునిట్లు నా,
- - - - - - - - - - - - హన గణముల్,
భగణము లిట్లనఁ, దండ్రి, భగణము వాకిలి భలంబు వాకిభులనఁగన్,"

త్రిపురవిజయము.

సీ. స్ఫురిత విశ్వంభరా భూతంబు రథము త
        ద్రథ మధ్యమునఁ బొల్చు రాతివిల్లు
విల్లు విద్యాశక్తిగ వెలుఁగుఁ జక్రంబులు
        చక్రారి కులపతి చాపనారి
నారి బట్టఁగ జాలు నాగరికవు గరి
        శరిమీఁద విహరించు ఘనశరంబు
శరము నాభినిగన్న శతవృద్ధు సారథి
        సారథిమాటలు సైంధవములు
గాఁగ నేఁగి గడకతోఁ బురములు
గెలిచివచ్చి గెలువు గిరిజతోఁడ
చెలఁగి చెలఁగి చెప్పి చెలువొందు శంభుండు
కాచుఁగాత మనలఁ గరుణతోఁడ. 1

(సోమయాజి)

సీ. బాణంబునకు నారి పంకింపదని కాని
        గరి గన్నమఁడిగి నిర్వేరగు నొందు
బలువు కొక్కటపెట్టి బలువైనదని
        యరదంబుసాగ దొక్కఁడుగునైన
మృదుపదక్రమశుద్ధి బెనువైపవని కాని
        హరులు చూపట్టవే యనువునందు
మింగుల నేర్పరియని మేటి మాటయు కాని
        జడుఁడు సారథి యెన్ని చందములను
చక్రయుగ్మంబు పరివీధి జరుగుటరిది
విల్లు పెనువున మోపెట్ట వీఁగుబలమ
లవశ త్రిపురంబు లొక కోల వవనిగూల్చ
నీశ చెల్లినయది కాద నీలకంఠ. 2

(ఎఱ్ఱాప్రెగడ)

సీ. ఓజచే బుట్టక యొగ్గాన బట్టక
  చక్కఁగా దిరిఁబాఱు చక్రములును
లాయానఁ గట్టక లలిమేఁత వెట్టక
  వర్ణహీనం బయిన వారువములు
తవన వెట్టక జీవితము గాసు బుట్టక
  సత్యసంపద మీఱు సారథియును
కడచీల దట్టక ధ్రువముగా మెట్టక
  గంభీరసంపద గలుగు నిరుసు
గలిగి తనరారు పరదంబు గదఁగ నెక్కి
త్రిపురవిజయంబు జేకొన్న దేవదేవు
డిందుశేఖరుఁ డానంద మందిరుండు
మనల గరుణావిధేయుఁడై మనుచుఁగాత.

(రంగనాథుఁడు)

సీ. తొలికల్కి మునికోలఁ దోఁచు వారువములు
  వారువములఁ గన్న సారథియును
సారథిఁ గన్న యస్త్రము వస్త్రమును మోఁచు
  గరి గరితోడ దొడరెను నారి
నారిమీఁదటి తేరు తేరిమీఁదటి విల్లు
  నావిల్లుపై బంటు అరుగు పథము
మెఱుఁగుఁ జివ్వలజోడు మెయిజోడుపైగతుల్
  గతులపై విజ్జోడు కండ్లు గండ్ల
సరి వెలుఁగుచున్న మూలికయు సంఘటించి
విషమ లక్ష్యముల్ పటుదృష్టి విరుగనేసి
జయము చేకొన్న విలుకాఁడు చక్రవర్తి
కరుణ దలకొత్త మనలను గాచుఁగాత. 4

(భాస్కరుఁడు.)

సీ. సారథి శతవృద్ధు చక్రంబు లొనగూడి
      అరగవు రథమున వంఘటించి
యాతకంబు చోకున కోర్వని యరదంబు
      చేతికి బిరుసైన జాతివిల్లు
గటితాకు కోర్వక గడగడ వడకుచు
      మువ్వంక వోమెకి చివ్వనారి
మేవు నీరునుశేక మెదలాడనోపక
      వర్ణహీనంబైన వారువములు
నిట్టి సాధనములు నీకు నెట్టులోదవె
త్రిపురములనెట్లు గెలిచితి దేవదేవ
యనుచు వగజాతచెలు లాడనలరు శివుఁడు 5
చిత్త మిగురొత్త మనల రక్షించుగాత.

(చిమ్మపూడి అమరేశ్వరుఁడు.)

సీ. తలకమ్మి కొండయు విలుకమ్మి కొండయుఁ
      గడయును వడుముగాఁ గలుగు తేరు
సరసిజముకుళంబు సద్వ్యాక్ష సకలంబు
      మాతయు నాలియా మాతలియును
మిన్నులఁబనువాఁడు కన్నులవినువాఁడు
      నంకె పర్యంకంబులైన శరము
చల్లని పవనంబు నెల్లయున భువనంబు
      మేఁపుకు మోఁపుగా మెఁగు నారి
వాఁక కోర్వువిల్లు త్రికల గుఱ్ఱాలు
పగలు రేయును దిరుగు బండి కండ్లు
గలుఁగఁ బురజయంబుఁ గైకొన్న నిసుఁగొల్తు
చిరశుభాంక సోమశేఖరాంక. 6

(పాలకురికి సోమయ్య)

సీ. తివిరి రాశికి నెక్కి తిరుగు చక్రంబులు
మెట్టులఁ బడిలమంబు మెఱయఁ దేరు
జలజముఖంబులనేర్పు పచరించు సారథి
వ్రాసి చూపఁగరాని వారువములు
గట్టిమై పీఁక నెక్కఁ అదీర్పు విలుకమ్మి
శ్రుతిహితంబుగ మ్రోఁత చూపు నారి
విజయాసుకాలంబు విలసిల్లు బాణంబు
పరిలేని కోటు లసంఖ్యాబలము
దనకు నబ్బుటయునఁ బురత్రయము గెలిచి
పృథులవిఖ్యాతిఁ గైకొన్న రథికవరుఁడు
జయముఁ దేజంబు భూతియుఁ బ్రియమొలర్ప
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత. 7

(కానుకోల్ను అన్నమరాజు.)

సీ. వరఘోటములు నాతు వదనంబునని చూచు
నాతుండు కార్ముక స్ఫురణ నూచు
కార్ముక మరదఁబు గదియంగ నని చూచు
వరదంబు బాణంబు వందఁ జూచు
బాణంబు గరిబట్టియాడఁగఁ జూచు
గరి మార్గదిత్తంబు గలఁగఁ జూచు
మార్గ చక్రంబుల మాయింతునని చూచు
జక్రిముల్ భటకోటి జయము చూచు
గాన యేమిసెప్పఁగా నిట్టిగతి చోద్య
వేద్య మెందునయిన వినఁగఁ గలదె
త్రిపురవిజయ భామ ధీరత్యాగుణభీమ
రథికసార్వభౌమ రాజమౌళి. 8

(పేరమరాజు జక్కన.)

సీ. కొండంత హేమకోదండంబు విలసిత
హీనగుణంబున నెక్కుపెట్టి
హరినీలమణికాంతి యగునమ్ము శరధిపొం
దెడలించి వలచేత నేర్చిపట్టి
స్వరముల సరిళించు వారువంబుల గుణా
ధార ఘాతంబగు తేరఁ బూన్చి
నలుదిక్కులను జూడ్క లోలయంగ సకలంబుఁ
గనువాని సారథిగా నొనర్చి
కడఁగి రథచక్రములు తన కన్నులట్లు
యేమఱక యేఁగి త్రిపురంబు లేర్చి సకల
లోకములు నెమ్మిఁబ్రోచు పినాకపాణి
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత 9

(మారన)

సీ. జడిగట్టుఁ బడగలు పడగల మీఁదిచోఁ
గదలెడి కండ్లను గండ్ల నడవు
నూత్రించు జోడును జోడుపై జరియించు
బంట్లును బంట్లకుఁ బాయరాని
ధనువును ధనువుతోఁ దగిలిన యారదంబు
నరిదంబు క్రిందికి నరుగు నారి
నారి నిద్రించు బాణము బాణమొదవించు
నూతుండు సూతసంజాతహరులు
గాఁగ నద్భుతార్థకరపదార్థావళి
యుల్లసిల్ల నొప్పుచున్నదిపుడు
త్రిపురహరణకరణధృథదత్తవీరము
నోరథంబు దేవ నీరథంబు, 10

(నిశ్శంకుని కొమ్మయ.)

క. కలదు శేషు గణ్యములు గట్ట నశక్యము నాతుఁడంటిమా
ముదుసలి చక్రముల్ సరసమౌవవు నిల్లు బరల్లు నారియున్ ?
గుడిగొను సముద్ర శార్ఙ్గమునకుంబనుపడ్డది గాన వింతపెం
పొదవఁ బురత్రయంబు నెటులోర్చితివో త్రిపురాంతకేశ్వరా. 11

(జైతరాజు ముమ్మయ విష్ణుకథానిదానము.)

అర్ధనారీశ్వరము.

ఉ. పాముసు హారము న్నెలయుఁ బాపటసేసయు గేలు మల్లికా
దామము తోలు దువ్వలువు దట్టపుభూతియుఁ జందనంబు పైఁ
పాముసఁ జాలనందముగ సన్నిధిసేసినఁ జూడఁ గంటినే
నామడిలోఁ గుమారగిరినాథుని శైలసుతాధినాథునిన్. 1

(రావిపాటి త్రిపురాంతకుఁడు.)

సీ. తల్లిదండ్రులతోడి తగు లొల్లకుండియుఁ
దల్లిదండ్రుల తోడి తగులు వలచి
కందర్ప విజయి యక్కటికంబు సెల్లియుఁ
గందర్ప విజయి యక్కటిక మొదవి
సంసారకేలిప్రసక్తి వోఁదట్టియు
సంసారకేలిప్రసక్తి గలిగి
సగుణవిశేషరౌజన మొల్లటించియు
సగుణ విశేషరౌజనము పురఁగి
నగము పురుషుండు కంజాక్షి నగము గాఁగ
నర్ధనారీశ్వరాకృతి నమరు శంభు
మాకుఁడు లింగమధ్యంబు నందునుండి
హరివిరించుల కంతఁ బ్రత్యక్షమయ్యె. 2

(భీమనా హేశ్వరము - విశ్వనాథుని గౌర్తుము.)

సీ. కెంజాయ జడముడి కేశపాశంబును
బూపచందురుఁడును బూవుదండ
యురగకుండలమునుఁ దరళతాటంకంబు
వనజాప్తుఁడగు కన్ను వాలుగన్ను
ముదు (వఁబుగ) లపేరు ముక్తాలహారంబుఁ
గడుఁ గొంచెమగు జన్ను ఘనకుచంబుఁ
బులితోలుదుప్పటి వెలిపట్టుచీరయుఁ
బాపపెండెంబునుఁ బసిఁడియందె
మృదువుఁ దెలుపును నగుభూతి మృగమదంబు
నింతయొప్పెన కుడివంక నెడమవంక
నిమ్మహాదైవమున కని యిచ్చమెచ్చి
యర్ధనారీశ్వరునిఁ గొల్చి రఖిలజనులు.
(పెదపాటి సోమయ - కేదారఖండము.)

శివస్తుతి

సీ. కల్హారమకరంద కలితమందాకినీ
లహరీపరీతకోలాహలంబు
బాలేందుచంద్రికా పరభాగశోభాప
రాగసంభావితారగ్వధంబు
శేషాసనాపన్న సిద్ధసీమంతినీ
తాలవృంతోత్తాలతాండవంబు
కాత్యాయనీదత్త కర్ణావతంసక
కర్పూరఖండామోదపూరితంబు
మారుతంబు నా ముందట మలసియాడెఁ
గలుగునొకో యొకనాఁడని కన్నులార
శివునిఁ జూచెడి పుణ్యంబు చింత నెఱయ
మొదలివేలుపుఁ బొడఁగంటి మ్రొక్కఁగంటి
(పోతుని హరివంశము—3-178).

సీ. గరళకూటవినీలకంఠాయ శంభవే
మదనాంతకాయోన్నమః శివాయ
కాద్రవేయాధిప గ్రైవేయభూషాయ
సింధుజిత్సఖాయోన్నమః శివాయ
కుంభినీధరసుతాకుచకుంభపరిరంభ
మహాలోలుపాయోన్నమః శివాయ
వేదాదినిశ్శేషవిద్యావధూమాళి
మణికలాపాయోన్నమః శివాయ
గంధదంతావళజలంధరాంధకాది
విబుధవిరోధివాహినీనిబిడగర్వ
బంధఘోరాంధకారసంహారకిరణ
మాలినే శాశ్వతాయోన్నమః శివాయ

(శ్రీనాథుని భీమఖండము 8-211)

ఉ. వాలినభక్తి మ్రొక్కెద నవారితతాండవకేళికిన్ దయా
శాలికి శూలికిన్ శిఖరిజాముఖపద్మమయూఖమాలికిన్
బాలశశాంకమౌళికిఁ గపాలికి మన్మథగర్వపర్వతో
న్మూలికి నారదాదిమునిముఖ్యమనస్సరసీరుహాళికిన్

(బమ్మెర పోతరాజు-భాగవతము)

సీ. పాతాళకుహరంబు పరగు సొమ్ములపెట్టె
వెలుకుగుబ్బలి పెద్దకొలువుమేడ
కలశపాథోరాశి కరమొప్పు వంటిల్లు
తొలగి పారెడి నీరు మ... ... ...
శరధికూఁతురు గుబ్బచనుదోయి కవదాన
విద్దుఁ దాపసునెమ్మి వింటిబద్ద

చెన్నొందు దితికుక్షి చీరలడించిగం
    బింట గట్టని కొండ వెక్కిరింత
……… రాకారమైన యాకాశమెల్లఁ
    బూవుఁ జందిరి వలువ నెమ్మోముదమ్మి
లక్ష్యకాలలునై నీకు నమరఁగాదె
    వర్ణితానూన చిద్భావ వాసుదేవ

లయగ్రాహి :

సింధుర నిశాటమత సింధుఘట జన్మ సుర
    సింధు కనకాంబురుహ గంధవిచరత్సు
మ్వంధయ విలత్ప్రసిత బంధుర జటాపటల
    బంధ విలసత్కుముద బాంధు (బ్రిమదాన)
(మ్మంధ) లలితాంగు వను నంధిత జగత్కౌశలుఁ
    గంధర వినీలతర కంధరును(దార)
స్కంధ వృష వాహనుఁ గబంధమథనప్రియు జ
లంధరహరుం గొలి(చెనతఁడంధకవిరోధిక)
    (పోతరాజు భైరవుని శ్రీరంగ మాహాత్మ్యము)

సీ. ఎనిమిది రూపంబు లేకమై కనుపట్టి
    దీపించు నెవ్వాని దివ్యమూర్తి
గణుతింపఁదగు దేవగణముల యాఁకలి
    వెసదీర్చు నెవ్వాని నోసలి కన్ను
రాజసంబున జోరరాని చోటులు చొచ్చి
    వడిమెయి నెవ్వాని వాహనంబు
నాకెమై యరువది నాల్గుపీఠములందు
    రాణించు నెవ్వాని రాణివాస

మనఁగనుంగొనఁ జాయరానట్టి మోహ
మిచ్చు నొదవించు నెవ్వాని యుల్లువిల్లు
బెరయు నెవ్వాని కలుకులు జేసియగుచు
నెందు నెవ్వాని సేవింతు రెల్లసురలు

(నిశ్శంక కొమ్మయ.)

సీ. దీపించు నేవేల్పు దివ్యాలకంబులఁ
 గాళికుచాంగరాగంబు భూతి
కొమరొందు నేవేల్పు గురుజటాభరసీమ
 నమృతాంశుఖండంబు నభ్రగంగ
కదుమించు నేవేల్పు గాత్రవల్లిక చుట్టు
 వ్యాఘ్రచర్మము వారణాజినంబు
కరమొప్పు నేవేల్పు కంఠపీఠంబున
 భుజగేంద్రహారంబు పునుకపేరు
నట్టివేలుపు శంకరుఁడాదిమూర్తి
వేదవేదాంతవేద్యుండు విశ్వభర్త
వికసితోజ్జ్వలవదనారవిందుఁడగుచు
మది (కరీశిఁ) జేకొలగంబున్న యంత

(శ్రీ గిరన్న—శ్రీరంగమాహాత్మ్యము).

సీ. తొఁదలం జదలేటి తెఁదరంగంబులు
 బాలచంద్రుని నుయ్యాల (లూఁచఁ)
దొడవుల తలలఁ జెన్నడరు మానికముల
 చాయ దిక్కుల నెఱసంజవలుపఁ
దోరంపుటేనికతోలి యుత్తరీకపు
 కత్తుక కటితోడఁ బొత్తు సేయ
బూడిద పూతల బూదర నరచిన
 పునుకలపేరురంబునఁ దలిర్ప

మూడు లోకంబులును గావ మొనసినట్లు
ఘోరము మెక్కిన శైత్యము (చెన్నువిజాలి)
వేల్పుబడువుచూడ్కికిం గదువింత వేడ్క
సేసె ముక్కంటియన్న యా చెలువు పెంపు

(శ్రీబంధవరమేశ్వరుని హరివంశము ఉత్తర-6-83

సీ. తమ్ముల చెకరించుఁ దళుకు వెన్నెలపోగ
కన్నె గేదగిరేకు గారవింపఁ
బదినూలు పడగలఁ బలుపైన పదకంబు
పసిడి ముత్యపుబన్నసరముఁబోలు
మిసమిసమెఱయించు భసితాంగరాగంబు
వరగుజంధనచర్చఁ బరిఢవింప
మెఱసు మువ్వన్నె లమరువుట్టముఁగొంగు
చెఱఁగులనునుబట్టు చేలఁ బెనుప
మించి తలమీఁద నురువుపై మేనఁగట్టి
యీడుఁదోడుఁగ నామతోడఁ గూడి జగము
లెల్ల రక్షించు నిను భజియింతు మొదు
భయదమరితలశాదాత్ర ఫాలనేత్ర

(పోతరాజు వీరయ్య—త్రిపుర విజయము).

శివతాండవము :

ఉ. కరధక్కారవ వాద్యమింపొదవ గంగాతుంగరంగత్తరం
గరవభ్రస్ఫుటతాళసమ్మిళిత తక్కాజాతపుంజస్ఫుర
ద్వరవృన్దంధయమందరధ్వనులు గీతంబొప్పఁ దార్యత్రికం
బిరవైయుండఁగ నీవు తాండవమునం జేపాదు సర్వేశ్వరా.

(శైతరాజు ముమ్మయ్య - విష్ణుకథానిధానము)

ఉ. ఆడఁగ గొంబడల్ దోఁకి యాడఁగ జాహ్నవి దిక్కులెల్ల వ
ల్లాడఁగ భూతధాత్రి యసియాడఁగ నాకము నాకసంబు నూ
టాడఁగ ముజ్జగంబుఁగొని యాడఁగ నిచ్చట నీవు తాండవం
బాడఁగ గౌరి విస్మరపమాడఁగ జేరుపవే మహానటా.

శా. ఆడెందాండవ మూర్ఛటిన్ పటహాలీలాటోప విస్ఫూర్తి సం
క్రీడాడంబర ముల్లసిల్ల గరళగ్రీవుండు జూటాటవీ
క్రోడాఘాటకరోటికోటరకుటీకోటీలుఠచ్ఛిందు వీ
చీడోలాకటలీపరిస్ఫుటతరస్ఫీతధ్వనిప్రౌఢిమన్.

(శ్రీనాథుని భీమఖండము - 4-148.)

సీ. కపిలజటాజూట గంగాసముత్తుంగ
వీచీఘటలు మిన్ను వీఁకఁదాఁకఁ
బ్రబల హాహార్గళ పరికంపిత స్ఫార
ఢక్కా ధ్వనిని దిశల్ పిక్కటిల్ల
జ్వాలాకరాళ భీషణ శారదస్థూల
శూల యుద్ధప్రభల్ మార్మ్యఁ బొదువఁ
బ్రకట బంధుర దీర్ఘ పటువజ్ర నిష్ఠుర
పదఘట్టనము లుర్వి యదలనొదవ
విపుల శార్దూల చర్మాంచలములు దూల
మహిత మండన ఫణిఫణామణులు గ్రాల
ననఘ రౌద్ర రసావేశ మావహింప
నారభటి భూరితాండవం బాచరించె.

(పోతరాజువీరయ - త్రిపురవిజయము.)

అంబికాస్తుతి

చం. చుఱుకనఁ జూపమందిగుచుచోఁ గటకాముఖపాణిమీఁదఁ బె
ల్లొలయ నఖాంశులంగడిసి యొప్పెడు గెంజిగురాకు గుత్తిచే
నలవడి కర్ణపూరమున నంటినతుమ్మెదవోని పార్వతీ
లలనకటాక్షదృష్టి మనలం జరితార్థులఁజేయుఁ గావుతన్.

(కానుకొలను అన్నమరాజు - అమరుకము.)

ఉ. కూడెను వెండ్రికల్లినుద కూకటఁ బ్రోవఁగఁజోడు పైవఠుల్
(జాడగ) దోఁపఁ గొండ్రొమ్ములకచన్నులమించు దలిర్పసిగ్గునం
జూడఁగనేరము ల్వెలఁగఁ జూపులనీనహిమాద్రియింట నీ
వాడుట శూలికిన్ మనము వాడుటగాదె తలంపనంబికా.

(త్రిపురాంతకుఁడు - అంబికాశతకము)

సీ. ప్రణవపీఠిక నెక్కి భాసిల్లు నేదేవి
యామ్నాయహేమహర్మ్యాగ్రవీథిఁ
చరియించు నేదేవి సహజారుణజ్యోతి
రానందమూర్తియై బ్రహ్మనాడి
నేదేవి తవణిల్లు నిచ్ఛాక్రియాజ్ఞాన
శక్తిభేదమున విశ్వంబునిండి
తోడునీడయుఁబోలెఁ దులకించు నేదేవి
యెల్లకాలంబు విశ్వేశుఁగూడి
యట్టిదేవి జగన్మాత యఖిలవంద్య
నిఖల విద్యాకళేశ్వరి నిత్యమహిమ
నొసఁగి తెలుఁగును శ్రీగళుని కేవ నుల్లసిల్లు
నలఘుకల్యాణసుధగాత్రి యద్రిపుత్రి.

(నిశ్శంకుని కొమ్మయ - వీరమాహేశ్వరము.)

ఉ. ఆదిమశక్తి యాతరుణి యాద్యకుటుంబిని యాకుమారి మ
న్నైదువ యాతలోదరి చిదాత్మిక యాసతి విశ్వమాత యా
పైదలి సర్వలోకగురుభామిని యా చపలాక్షి యంచు బ్ర
హ్మాదులువచ్చి నిచ్చలు హిమాద్రికి నిన్నుతిఁగింతురంబికా.

సీ. కాశకర్పూర నీకాశఁగా భావింపఁ
గవితానిరూఢి ప్రఖ్యాతి నొసఁగు
యావకారుణదేహయష్టిఁగాఁ జింతింప
మదకుంభినీయానమారులు గొలుపు
నీలజీమూతసన్నిభఁ గావిలోకింప
సకలమాయాప్రపంచము నడంచుఁ
కనకచంపకదామ గౌరిఁగా శీలింప
నంహస్సమూహంబు సంహరించు
శంభుదేవి విశాలాక్షి సదనుకంప
యోగిజనసేవ్య యోగ పయోదకంప
శ్రీకరకటాక్ష లేశ రక్షితనిలింప
ముజ్జగంబును మొలపించు మూలదుంప.

(పిల్లలమఱ్ఱి వీరయ్య - పురుషార్థసుధానిధి.)

ఉ. నందుని కూర్మినందన యనంగ యశోదకృశోదరంబు నిం
దందగ నావహించి ప్రకటంబుగ విష్ణునితోడఁబుట్టు నై
సుందరి గోకులైకనవశోభనయై జనియించి యే జగ
ద్వందితయొప్పు నమ్మసురదారిణి నాదిమశక్తిఁగొల్చెదన్.

తే. గీ. తనువులందెల్ల నెలసి చేతనయనంగఁ
బ్రజ్ఞయన మాయయనఁగ బూరణి యనంగఁ
బరయనఁగ శాంతియనఁ నొప్పు హారపురంధ్రిఁ
బరమభద్రదాత్రియణిఁ బ్రస్తుతింతు.

సీ, చంద్రబింబానన చారునేత్రత్రయ
శోభిని సురముని స్తుత్యచరితఁ
గాళిఁగాత్యాయనిఁ గంపథిక్కారిణి
సహిత భయంకర నఖయుదాత్రి
బ్రహ్మవాదినిఁ గామపాలిని సిద్ధ సా
దామిని రేవతీతరుణి నచల
యోగ ప్రదాయిని యోగిని గంధర్వ
లక్ష్మి సరస్వతి లజ్జఁగీర్తి

సకలతిథులం జతుర్దశి షష్టిఁ బౌర్ణ
మాసిఁ బంచమి మహానీయమహిమ సంబ
ధృవఁ దపస్విని సావిత్రి ధృష్టి శాంతి
దేవమాత భక్తి ప్రియుండలఁతు భక్తి.

అష్టాదశయోగపీఠశక్తులకు—

సీ. లక్ష్మి కొల్లాపురి లంక శాంకరి విశా
లాక్షి కాశికను వింధ్యమున దుర్గఁ
గన్యకన్యాకుబ్జఁ గామరూపంబునఁ
గామాక్షి కాంచిని గామకోటి
మండలిఁ బుండ్రక మాణిక్య దత్తవా
టమున నార్యావర్తకమునఁ ద్రిపుర
జ్వాలాధరంబున జ్వాల హేమచ్ఛత్ర
పురి మహాయోగ శ్రీగిరిని భ్రమర
విరజవిరజహాంత్యృతిపీఠ సింహ
ళమున నరసింహికను గాశ్మీరమున వాణి
యుజ్జయిని మహాంకాళిని యున్నతముగఁ
జూచువారలు జమపురిఁజూడరెందు.

వినాయకునికి—

ఉ. అల్లన తొండమెత్తి శివునౌఁదల యేటిజలంబుపుచ్చి సం
ఫుల్లతఁ బాదపీఠకము పొంతనయున్న సహస్రనేత్రుపై
జల్లి శివార్చనాకమలసంహతిఁ బ్రోక్షణసేయునట్లు శో
భిల్లు గజాననుండు మదభీప్సితసిద్ధికరుండు గావుతన్.

(విజయసేనము)

శా. గీర్వాణాచలసాను వాత్స్యరతన క్రీడాహితంబైనస
ద్యూర్వీరంధ్రముసం దనంతఫణరత్నోద్యత్ప్రభల్ పర్వి ధ్వ

కృర్వంబై పొడిగట్టిపేర్చిన మదిం గంబంబ యుంచుం గన
ద్గర్వోన్మీలితనేత్రుఁడై మొరయు వేదండాననుం గొల్చెదన్.

శా. జేజేయంచు భజింతు నిష్టఫలసంసిద్ధుల్ మదిం గోరి ని
ర్వ్యాజప్రౌఢి గృపావలంబుని గటప్రస్యందిదానాంబునిం
బూజాతత్పరదేవదానవకదంబున్ బాలకేలీకలా
రాజత్పృథుకరంజితోరగపతిప్రాలంబు హేరంబునిన్.

(శ్రీనాథుని నైషధము)

శా. విఘ్నధ్వాంతనిరాసవాసరపతిన్ వేతండరాజాననున్
విఘ్నాధీశ్వరునిం గపోలఫలకావిర్భూతదానచ్ఛటా
నిఘ్నాళి న్నిరుపాధికాధికకృపానిత్యోదయోపఘ్నుఁ గ్రొం
చఘ్నజ్యేష్ఠు భజింతుఁ గావ్యరచనాచాతుర్యసంసిద్ధికై.

(భావన పెమ్మనంగారి అనిరుద్ధచరిత్రము)

ఉ. తొండము నేకదంతమును దోరపుబొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లనిచూపును మందయానముం
గొండొకగుజ్జురూపమునఁ గోరినవిద్యలకెల్ల నొజ్జయై
యుండెడు పార్వతీతనయు నోలి గణాధిపుఁ బ్రస్తుతించెదన్.

శా. క్రీడాలోలత దంతకోరకశిఖం గీలించి భూచక్రముం
గ్రోడగ్రామణి వంచియెత్తి ఫణు లక్షుద్రాసమోదంబునం
జూడాభోగము లెత్తిచూడఁగ దిశాశుండాలరాణ్మండలిన్
వ్రీడంబొందఁగఁజేయు దంతిముఖు నిర్విఘ్నార్థమై గొల్చెదన్.

(శాకమూని గంగాధరుని బాలభారతము)

ఉ. ఆదరమొప్ప మ్రొక్కిడుదు నద్రిసుతాహృదయానురాగసం
పాదికి దోషభేదికిఁ బ్రపన్నవినోదికి విఘ్నవల్లికా
చ్ఛేదికి మంజువాదికి నశేషజగజ్జననందవేదికిన్
మోదకఖాదికిన్ సమదమూషకసాదికి సుప్రసాదికిన్.

(బమ్మెర పోతరాజు - భాగవతము)

ఉ. అంకముఁజేరి శైలతనయాస్తనదుగ్ధములాను వేళ బా
ల్యాంకవిచేష్టఁ దొండమున నవ్వలి చన్గబళింపఁ బోయి యా
వంకఁగుచంబుగాన కహివల్లభహారము గాంచి వే మృణా
ళాంకురశంక నంటెడు గజాస్యుని గొల్తు నభీష్టసిద్ధికిన్.

(అల్లసాని పెద్దయ్య - మనుచరిత్రము)

కుమారస్వామికి—

చం. చనవున రెండువక్త్రములు చన్నులపా ల్గుడువంగ నొక్క మో
ము నగంగ నొక్క యాననము ముద్దునటింపఁగ నొక్క యాస్యము
న్గనఁగ నిదేమి వల్కదని యాలకనంబునఁ జెక్కిలించు న
బ్బున నగు షణ్ముఖుండెలమిఁ బొంది త్రిశక్తులు మాకు సీవుతన్.

(విక్రమసేనము)

చం. తమకము తోడఁ దల్లియును దండ్రియు నొక్కట ముద్దువేడ నం
భ్రమమున వచ్చి తల్లిముఖపద్మము తండ్రిముఖంబులైదు వే
గమ తనయాఱుమోములను గైకొని ముద్దిడు మేటివేలుపుం
గొమరుఁడు నాదువాణికి నకుంఠిత శబ్దములిచ్చుఁ గావుతన్.

(విష్ణుకథానిధానము)

సీ. తల్లిదండ్రుల పొందుతప్పి యొండొక నార్యు
రువిదలఁదోడున నొదగినతఁడు
కడువడిఁ బలుఁగొండ గాఁడిపారిన మేటి
ఘనసాయకము గేలఁ గ్రాలునతఁడు
కమియాడగాఁ బాపకవణంబు దినియాడు
రెక్కలతురగంబు నెక్కినతఁడు
భోగిపాన్పున నిద్రభోగించు దేవుని
దరిమిన రక్కసు నరిచినతఁడు

నవసి హేమాంబుజతురత నమహోనంగ
జోడుమాటలు పరివడ నాడు వలెఁదు
దంతిముఖు గూర్మితమ్ముఁడై తనరునతఁడు
కదలి బలములనడపింపఁ గాంచనైరి.

(వీరయ్య - త్రిపురవిజయము)

భైరవునికి—

మ. ఉదయాకాలంబున సింధుసాగరరసాస్వాదాతిరేకంబునన్
నయనాబ్జంబులు ఘూర్ణితంబుగను సంధ్యాకాళరాత్రికర
ద్వయతాళానుగతిప్రమోదమున మత్తల్లీమహానృత్తముల్
ప్రియమొప్పారఁగఁ జేయు భైరవుఁడు కల్పించు సన్మహైశ్వర్యముల్.

ఉ. వ్యాలవిభూషణాళియు దిగంబరమున్ గదయుం ద్రిశూలమున్
చేరి చెనుగొందెరల్ గగనవీథికిఁ జాఁగిన యుగ్రరూపు నా
భీలచతుర్భుజంబులు సభేదకాళరాసియుఁ జంద్రఖండమున్
ఫాలవిలోచనంబుగల భైరవుగాంచెద విభూతి మెంతటిన్.

(పోతరాజు - భేతాళపంచవింశతి)

వీరభద్రునికి—

సీ. ఎవ్వాఁడు దాచేతి క్రోవ్యాదిపక్షములఁ
జదిమె శాహాదేవి చిగురుబోఁడి
కనకమేఖల గుచ్చికట్టె నెవ్వఁడులీల
బిరుదుగాఁ బూహాస్య మెలుగు నందు
కొసరకెవ్వఁడు పదాంగుష్ఠ భాగంబున
సుదురాజపొట్ట గుజ్జురుకనూరి
తరిగె నెవ్వఁడు ఖడ్గధారాంచలంబున
నగ్ని నాలుక లేడు నంటపరిమి

మొరదిసె న్వాదము మొప్పదిమాడుకోల్లు
వేలుపులుఁ బారఁబార వెన్నంట దగిలె
పట్టి శ్రీవీరభద్రుఁ డీయుద్రిమీఁద
భద్రకాళియుఁ దానుండుఁ బద్మనయన

(శ్రీనాథుని కాశీఖండము)

సీ. శూలి కన్నులఁగెంపుఁ జూపిన రౌద్రంబు
పోకల ముందరిదెసఁ బొడమినతని
భువనభయంకరమూర్తి వెంచెనలార
శరభావతారకం బరగినతని
దక్షుంపు సిరిగొన పాగఁజూచిన కాలఁ
కేలని తలవంపు కేసినతనిఁ
దళతళమని మించు దుళగించు కైదువుల్
కరముల బదినాటఁ గలిగినతని
సురలు నసురలుఁ బలుమరుఁ జూచి బెదర
బిరుద పెండెంబు డాకాలఁ బెట్టినతని
భద్రకాళి మనఃశక్తిఁ బరమభక్తిఁ
బాయకుండెడు శ్రీవీరభద్రుఁ దలఁతు.

(పోతరాజువీరయ్య - త్రిపుర విజయము)

భృంగీశ్వరునికి: —

శా. తూమ తూము... విక్కట ప్రకటవక్షఃపీఠముం బాండుర
తూమిశ్రావయవంబులైన వికటాకారంబులో నవ్వులై
చాముండాకరతాళకల్పితలయస్థానంబుగా నుబ్బుతత్
ప్రేమాత్రంబుగఁ బేరణీవిధమున నృత్తించె నత్రహాభృంగియున్.

(అనిరుద్ధచరిత్రము)

తే. గీ. కన్నుగవ కాటుకయుఁ బొడికచ్చడంబు
భూతి రుద్రాక్షమాల శ్రీపుండ్రకములు
ధవళదంతవాటి కాష్ఠాపుటములు
సంగవిశ్రుతియు సజ్జాతి భృంగిరిటికి.

తే.గీ. గజ్జెపరిఁ ద్రొక్కు జూపెఁ బాగడవిధంబు
గీతమున కాడఁజేసె సంకీర్తనంబు
పాడె మూదాదిగీతప్రబంధవితతి
భృంగి పంచాంగకంబైన పేరణమున.

నందికేశ్వరునికి:—

మహా స్రగ్ధర. తనిరాబ్రహ్మేచ్యుతాద్యుల్ సకలకలశాస్త్రగ్రంథిసంబంధిజాటా
పనిఖేలద్వ్యాలచంద్ర ప్రకటముపచయోత్కృష్టవర్ణప్రభాసం
అనిభాస్వద్వ్యాలభాగస్థలసితభరితస్థానక శ్రీసమగ్ర
ఘనపద్మం బుణ్యపద్మ స్మరణనతవిపన్నాశను నా నందికేశున్.
(వీరమాహేశ్వరాచార సంగ్రహము)

సీ. తుహినభూధ్రీధరోత్తుంగగాత్రస్ఫూర్తిఁ
బరిపూర్ణచంద్రికాప్రభలు మీఱ
కలితబంధురతరస్కంధఘంటాధ్వని
నెదిగి దిశావలు లెదుర మ్రోయ
పవిచండనిష్ఠుర పటుపాదఖురహతిఁ
బరి వైరియై మహీభాగ మగల
వరభోగభోగీంద్రవాలవాతోద్ధతిఁ
జెదరి ధారాధరశ్రేణు లవియ
వర్ణితాయతశృంగశ్రీప్రతతములఁ
బెల్లుకొని బ్రహ్మాండంబు చిల్లులొలయఁ
బండగతివచ్చు కైలాసశైలమనఁగ
నెనగు నడివాగతో వృషభేంద్ర డమరె.

సీ. పాటించు నెయ్యది బహుళ నిర్మలధర్మ
గంభీరమగు మూర్తిగౌరవంబు
కావించు నెయ్యది కాంతిమై దిశలకు
వాడని చంద్రికావైభవంబు
గర్జించు నెయ్యది ఖణిలు ఖణిల్లన
ఘోరమై కేయుల గుండె లవల
మెచ్చించు నెయ్యది మీనకేతనవైరి
వాహ్యాళికావల్గువల్గనముల
నది రణంబున నవ్విభునగ్రవీథి
నిర్భరారూఢినొప్పఁ బ్రాదుర్భవించెఁ
బృథులపద పాతనిర్ఘాతభీతవన్య
గోశ్వరంబైన శ్రీవృషభేశ్వరంబు.

సీ. గురుగోత్రతటములం గోరాడ నును మొక్క
వోయిన పలిగొమ్ముదోయి మెఱయ
ఘనమేఘతలములు గాల్ద్రివ్వ క్రొమ్మెఱుం
గులపసనూనిన గొరిసెలొప్ప
భూరిదిగ్భిత్తులతో రాచికొన వన్న
గలు కెక్కు కప్పారు కంఠ మొప్ప
వలఘు వాయుస్కంధములు దాఁకి తారలు
దొరుగ నాడెడు నిడుదోఁక యలర
తారశిఖరి గేలించిన మేనికళల
మెసఁగ ధవళాంగకల్పితంబైన పసిఁడి
పల్లమును రత్నకింకిణీ పరికరంబు
నమర వృషభేంద్రుఁ డాయితంబై తనర్చె

(ప్రెగడగారి హరివంశము)

విభూతికి :—

సీ. భసితంబు వేదోక్తపదనిరూఢంబగు
భసితంబు మునిజనప్రాణపదము
భసితంబు సర్వేశభక్తి కారాధంబు
భసితంబు సకలశుభప్రదంబు
భసితంబు దుష్కర్మఘనపటలానిలంబగు
భసితంబు లోకైకపావనంబు
భసితంబు భవరోగభంజనౌషధమగు
భసితంబు ప్రత్యక్షభర్గమూర్తి
భసిత మనవరతాశేషభయాపహారంబు
భసిత మసమానసుజ్ఞానవైభవకరంబు
భసిత మాభరణము యోగివిసరమునకు
భసితమహిమ వర్ణింపంగ బ్రహ్మతరమె

సీ. కపిలవర్ణము గోవు కడునొప్పునంతనాఁ
జనియించె దద్గర్భమున విభూతి
నల్లనిమొదవు వర్ణనకెక్కు భద్రనాఁ
దద్గర్భమున భసితంబుపుట్టె
నెఱ్ఱని ధేనువు నేపారు సురభి నాఁ
గలిగె భస్మంబు తద్గర్భమునను
పొగచాయగల యావు పొలుచు సుశీలనాఁ
క్షారంబు పొడమె దద్గర్భసరణి
చిత్రవర్ణములను సురుచిరము దాల్చు
కట్టె మనోభిధాన మంగీకరించుఁ
బ్రభవమొందె తదీయగర్భమున రక్ష
పంచముఖముల నిట్లుద్భవించె భూతి
(కుంటముక్కల తిమ్మకవి - శైవాచారసంగ్రహము)

శా. ఆజ్ఞాసిద్ధికరంబు ముక్తిదము చిత్సాంద్రానందసంధాయి సై
వజ్ఞానాంకురశిష్టబీజము ప్రభావప్రౌఢసంవిత్కళా
విజ్ఞానావిభవప్రదాయకము లక్ష్మీకారణం బూర్జిత
ప్రజ్ఞామూలము భక్తలోకమునకం బంచాక్షరీమంత్రమున్

(వీరమాహేశ్వరము)

సీ. కమలజాండంబులు కందుకంబులు చేసి
రొండొండ తాటింపనోపువారు
విలయవహ్నులఁ బట్టి వెసదండలుగ గ్రుచ్చి
యురమున ధరియింప నోపువారు
తివిరిసంహారభైరవునైనఁ బోరివోవ
నొకమాత్ర వసిమాల్పనోపువారు
కాలచక్రక్రియాఘటనంబు ద్రిప్పి
రొండొకలాగు గావింప నోపువారు
ప్రమథవీరులు వివిధరూపములతోడ
హసనలనఘనదానవాద్యలఘుగతులు
వెలయ గోటానకోటులు కొలిచి.........
రతఁడు హరుగొల్వనేతెంచునవసరమున

బ్రహ్మకు :—

చ. వలపెటువంటిదో మసలివాఁడవచ్చునె యద్రిరయ్యా కే
ళ్ళలజవరాలుదాఁ జదువులోన జపంబులలోనఁ బాయ ద
గ్గలముగ నెల్లప్రొద్దును మొగంబున గట్టిన యట్టులుండు నీ
నలువకునంచగామికులు నవ్వువిధాతకుభంబు లీవుతన్

(శ్రీతరాజు ముమ్మయ్య - విష్ణుకథానిధానము)

సీ. పైఁడిచాయలతోడి పత్రసంపుటముల
మెలఁగు రేకుల తీరు గలుగునతని
మొకరితుమ్మెదలకు మకరందరసధార
లొసఁగు బీరమున గూర్చుండునతని
పక్షీంద్రుల మానసములలో విహరించు
గోమురాలి కింపులుగులుకునతని
దిక్కులు నాల్గింట లెక్కదప్పక యొప్పు
నాననంబుల మాటలాడునతనిఁ
గనిరి యింద్రాగ్నిలాంతకదనుజవరుణ
పవనధనదఖేశాన పూర్వకముగాఁగ
నమరులందరు మధుకైటభాసురేంద్ర
మదవిమర్దకనాభిపద్మజుని నజుని

(నిశ్శంకుని కొమ్మయ)

సీ. మహనీయతర యజమాన సూత్రంబులు
జపియించు ముఖచతుష్టయము దనర
పావననవనీత పరిలేపనంబున
మెఱుఁగెక్కియున్న క్రొమ్మేను వెలుఁగ
బహుచిత్రమృదుమాత్మపద్మశోభితమైన
హరిణాజినోత్తరీయంబు మెఱయ
శ్రీవత్సలాంఛనశ్రీమూర్తి చింతనా
సంభృతానంద బాష్పములు దొరుఁగ
శారదాదేవి సావిత్రి శ్రద్ధ తుష్టి
మఱియుఁ గులసూత్రి కాంచి ధామములు వెట్టి
సెమ్మిఁ గొలువంగ దర్భాసనమ్ము మీఁదఁ
జూడ నొప్పెఁ బితామహసోమయాజి

(కుడిచెర్ల తిప్పరాజు - కాంచీమహాత్మ్యము)

సీ. వేదాదులగు మహావిద్యలెన్నియుఁ గూడి
మూర్తిమంతంబులై మొనసి కొలువఁ
గ్రతుమరీచ్యంగిరకణ్వాదిసంయమివరుల్
బలుమాఱు గనుసన్నఁ బనులుసేయ
సురసిద్ధకిన్నర గరుడవిద్యాధర
యక్షాదు లంతంత నభినుతింప
నారదవిశ్వావసుతుంబురాంగిర
తతరుచు లుభయపార్శ్వముల మెలఁగ
భామతోఁగూడి యానందభరితుఁడగుచు
సత్యలోకేశ్వరుండుండు సంస్తుతింప
నిమ్మహాసృష్టికెల్లను నిక్కపు గర్త
చూడుమీ బ్రహ్మలోకంబు సుభగమూర్తి

(పెదపాటి సోమయ - కేదారఖండము)

సరస్వతికి :—

చం. అమృతమువంటితల్లి కమలాసనుబట్టపుదేవి వేదశా
స్త్రముల విహారభూమి కలవాణిలకెల్లను బల్కుదోడు వి
శ్వమున సమస్తవిద్యల విశారద శారద నాదువక్త్రప
ద్మమున వసించి మత్కృతి చమత్కృతి పుట్టఁగఁజేయుఁగావుతన్

ఉ. వెన్నెలరూపు గప్పురపు వేలుపు వజ్రపుబొమ్మ తెల్లఁదా
బన్నిన నొప్పు తెప్పమునఁ బంకజసద్మమునందుఁ బొల్చి శ్రీఁ
గన్నుల బ్రహ్మ చూచి చిలుకం బలికింపుచునున్న వాణి యు
త్పన్నపదార్థభావరసతత్త్వము మత్కృతి కిచ్చు నెప్పుడున్

(గంగరాజు చౌడన్న - నందచరిత్రము)

సీ. సింహాసనము చారుసితపుండరీకంబు
చెలికత్తె చిలువారుపలుకుఁజిలుక
శృంగారకుసుమంబు చిన్నిచుక్కలరాజు
పసిఁడికిన్నెరవీణె పలుకుఁదోడు
నలువనెమ్మోముదమ్ములు కేళిగృహములు
కలుకుటద్దంబు సత్కవులమనసు
వేదాదివిద్యలు విహరణస్థలములు
చక్కనిరాయంచ యెక్కిరింత
యెప్పుడే దేవి యాదేవి యిందుకుంద
చంద్రచందనమందారసారవర్ణ
శారదాదేవి మామకస్వాంతవీథి
నిండువేడుక విహరించుచుండుఁగాత

(శ్రీనాథుని నైషధము.)

ఉ. చీటికిమాటికిన్ మొగుపుచేతులు మౌళిఘటించి మ్రొక్కెదన్
హాటకగర్భుబోటికి మహాకవికాంక్షితకల్పశాటవీ
వాటికిఁ దారకాహృదయవల్లభమంజులపుష్పమంజరీ
జూటికి వల్లకీస్ఫురితశుద్ధవరాటికి వాగ్వధూటికిన్

(భావన పెమ్మన - అనిరుద్ధ చరిత్రము)

విష్ణుస్తుతి.

సీ. ఎవ్వాని పొక్కిట నీరేడు జగములఁ
జన్నిన విభుఁగన్న పద్మమలరు
నెవ్వాని యురమున నిందిర సవతియై
చిరలీలఁ గౌస్తుభ శ్రీ చెలంగు
నెవ్వాని చేతుల హేతులారఁగ గదా
కరవాల శంఖ చక్రములు మెఱయు
నెవ్వాని యంఘ్రి నున్నిష్టిపాపములు బాయ
గంగపుట్టిన పుణ్యకథలు వొల్చు

అట్టి పరమపురుషు నాదినారాయణుఁ
బుండరీకనయను భుజగశయను
జన్మయాత్మహరి హృషీకేశుఁ గేశవు
నిను భజింతు రఖిలమునులు సురలు.

(భాస్కర రామాయణము-యుద్ధకాండము)

శా. శ్రీరామాన్వితమైన పేరురము నై శ్రీవత్సచిహ్నంబుదా
నారూఢంబుగఁదాల్చి శ్రీకిఁదగు చిహ్నంబొప్పవాఁడొటసాం
పారంజెల్లమి సేయు దేవుఁడు కృపావ్యాసక్తుఁడై మామక
ప్రారంభంబు నిరంతరాయశుభసాఫల్యంబుగాఁ జేయుతన్.

ఉ. శ్రీకి నిరంతరంబుఁ గడుఁజెన్నవలారఁగ రాగలీల ను
న్నేకముఁబొందిరొమ్ము తనచిత్తముననాపెను మూడ్కి నిత్యర
మ్యాకృతినైన కౌస్తుభము వక్షమునం బచరించు నుత్తము
శ్లోకుఁడు వాంబశేషుఁడు త్రిలోకుఁడు లోకముఁగాచు గావుతన్.

(ఎఱ్ఱాప్రెగడ నరసింహ పురాణము)

ఉ. శ్రీ స్తనకుంకుమాత్రపరిషిక్తభుజాంతరభాగవిస్ఫుర
త్కౌస్తుభనూతనార్కరుచిగర్వితనాభిసరస్సరోరుహ
ప్రస్తుతమత్తభృంగరవరాగరసోల్బణభోగిభోగత
ల్పాస్తరణుండలంచు సుకృతాత్ము లపాస్తకిల్బిషుల్.

శా. శ్రీరామాకుచమండలామిళితకాశ్మీరాగ్రవక్షంబుతోఁ
బారావారతరంగసంగతలసత్పర్యంకనాగంబుపైఁ
గారుణ్యామృతపూరపూరితకటాక్షశ్రీల బెంపొందుగం
భీరస్వాంతుఁ డనంతుఁడాశ్రితజనాభీష్టప్రదుండెల్లెడన్.

(అన తన్న ఛందము)

శా. శ్రీరామాకృపాలిప్తసన్మృగమదశ్రీఁబొల్చి వక్షంబునన్
శ్రీవత్సాంబు వెలుంగఁగౌస్తుభము లక్ష్మీదీపమై యొప్పఁగ

ద్రౌపదీశీలనలోలచిత్తుఁడగు శ్రీదేవుండు కృష్ణుండు
సద్భావంబొప్పఁ గృపావలోకనముఖం బాలించుఁ ద్రైలోక్యమున్.

(రెడ్డిపల్లి ముద్దమరాజు-అష్టమహిషీకల్యాణము)

శా. ఓనారాయణ యోమురాసురహరా యోభక్తచింతామణీ
యోనీలాంబుదవర్ణ యోగుణనిధీ యోలోకరక్షామణీ
యోనీరేరుహపత్రనేత్ర కృప నాయుల్లంబులో నుండవే
యోనావే భవబంధముల్ దెరపవే యోదేవకీనందనా.

(సోమని హరివంశము)

శా. ఓలక్ష్మీపతి యోపురాణపురుషా యోపుణ్యసంకీర్తనా
యోలోకేశ్వర యోగజేంద్రవరదా యోద్వారకావల్లభా
యోలీలామనుజావతారఘటనా యోకృష్ణ యోయచ్యుతా
యోలి న్నాదు మనస్సరోవరములో నోలాడవే యోహరీ.

మ. జయనారాయణ పుండరీకనయనా శార్ఙ్గీ జగన్నాయకా
జయపీతాంబర భక్తవత్సలవిరించిస్తోత్రపాత్రక్రియా
జయ జంభారివిరోధివిక్రమకళాశ్లాఘావిఘాతక్రియా
జయగోవింద ముకుంద మందరధరా శౌరీ మురారీ హరీ.

చం. అనదృశపర్వశాస్త్రనిచయంబుల కొప్పుఁ బురాణపంక్తిలో
మిసిమి సమస్తవేదముల మీఁగడ మంత్రచయంబులోని యు
య్యాసురు విశిష్టధర్మముల యుక్కు తపంబుల చేవ యంచు నిం
పెసఁగఁగ నీదునామము మునీంద్రులు సెప్పుదు రర్థి నచ్యుతా.

ఉ. అంగజగాల మాపదకు వ్యాధులకెల్ల బొజంగు భీతికిం
గొంగ దరిద్రపు తమకు గొయ్య యఘంబుల వేరువిత్తు దు
స్సంగతి పెన్నుపమ్మెట విపత్కరంబుల డెక్కి దేవ నీ
మంగళనామధేయము మహాశ్రితభక్తినిధేయ మచ్యుతా.

(జైతరాజు సుమ్మయ - విష్ణుకథానిధానము)

సీ. నారాయణునకుఁ బ్రణామంబు గావింతు
నడుగుల కెఱఁగుదు నచ్యుతునకుఁ
కైటభారికి నమస్కారంబు వాటింతు
మ్రొక్కు సేయుదు నాదిమూలమునకు
వందనం బొనరింతు వాసుదేవునకును
దండ మొనర్తు గదాధరునకుఁ
బ్రణుతిసంపాదింతుఁ బరిపూర్ణమూర్తికి
నంజలి ఘటియింతు నఖిలపతికి
ననుచు నానందభరితులై యమరదైత్య
మునిసరోరగముఖ్యులు వినతులగుచుఁ
గొలువనొప్పు జగత్పతిఁ గొలుతునిన్ను
నఖిలభూతాత్మ యాదినారాయణాత్మ.

సీ. ఆరఁగాఁబండిన నల్లనేరెడుబండు
మెఱుఁగున మెఱుఁగారు మేనివాఁడు
వెడ వెడ విరిసిన విరిదమ్మిరేకులఁ
దెగడు కన్నులుగల మొగమువాఁడు
మెండైన యేనికతుండంబు మెచ్చని
యిరుదోయి చేతులం బరగువాఁడు
దొమ్మిదిరూపుల తుమ్మెదవాయని
పుల్వదామరగల బొడ్డువాఁడు
కలిమింటిముద్దియ యురమునఁ గలవాఁడు
కడగిమిన్నేటిసెలయైన యడుగువాఁడు
వన్నెగల పైడిచీరల వన్నెకాఁడు
నేఁడు నాదూస్కు బట్టపై నిలిచెననుచు

సీ. కమలజాదమ్మున్నడు గొమరుండుఁగూడి నీ
మూర్తియుఁ గీర్తియు మోదలింపఁ
చతురాస్యు చదువులు జననియుఁగూడి నీ
యునికియు మనికియు నుచ్చరింప
హరుశిరోమాల్యంబు వరధనుప్రభయు నీ
యడుగును మడుఁగును సంగలింప
శివుని రథంబును జెవికుండలములు నీ
యజ్జయు సజ్జయు ననుసరింప
ననుసరింపఁగ నేర్తువే సకలజగము
జగము లోగిఁబ్రోవ నిల్చిన జగదధీశ
యీశ వాణీశ నిర్మలహృదయవాస
వాసుదేవ జగత్త్రయావాసదేవ.

సీ. సూర్యబింబోలు గౌస్తుభముపైఁ బ్రోలంబ
మనియెడు బరివేష మతిశయిల్ల
మేఘంబు సరియైన మేనిపైఁ బీతాంబ
రప్రభయును దటిత్ప్రభలు మెఱయ
నిండుఁ జందురు నవ్వునెమ్మొగంబున సుప్ర
సన్నతయును సుధాసారమమర
జలజంబుఁ దెగడెడు చరణంబునను దివ్య
దీర్ఘికయును బుట్ట్యదేస దొరుగ
హస్తముల శంఖచక్ర గదాంబుజంబు
లమర ధర్మార్థ కామమోక్షముల మాడ్కి—
నఖిలలోకేశుఁ డాద్యుఁడవ్యయుఁ డమేయుఁ
డమ్మహాత్ముండు మెరయు నారాయణుండు.

సీ. ప్రాణంబుతోఁ గూడ రక్కసి చన్నులం
బాలుద్రాగిన ప్రోడబాలుఁ డితఁడె
వ్రేల్మిడిఁ జాణూరువిరచి లోకములు మె
చ్చించిన యాజిగజెట్టి యితఁడె
దుర్వృత్తుఁడగు గంసు దునుమి యాతని తండ్రిఁ
బట్టంబుగట్టిన ప్రభు వితండె
సత్యభామకు పారిజాతంబు పైఁగల
కోర్కె దీర్చిన రసికుండితండె
వెన్నలను గోపికాచిత్తవిత్తములను
సరసి మ్రుచ్చిలనేర్చు నా హరి యితండె
శ్రుతిశిరోభాగములఁ దన శుభగచరణ
సరసిజామోదమును నూను జతురుఁ డితఁడె.

(పోతురాజ యుద్యోగము)

సీ. తొమ్మండ్రు కొడుకులఁ దొలివేల్పుల జేయ
బొడమించెనే దేవు బొడ్డుదమ్మి
మూఁడుత్రోవలఁబాఱు మున్నీటి గర్తనాఁ
బరగు నే దేవుని పాదతటిని
పండ్రెండు రూపుల పగలింటిరాజు దా
వలతి యే దేవుని వలనుఁ గన్ను
వేయిమానికపుదివ్వెలతోడఁ బడగల
మ్రోల్చు నే దేవుని మొలక పాన్పు
మునులకెల్ల నే దేవుని మూర్తి వెలుఁగు
హృదయగేహంబులో దీప కెత్తివట్లు
హరి మురారి సద్దేవు మహానుభావు
మానసులోగంటి భవములు మాననంటి.

సీ. పుండరీకములతోఁ బురుడించు గన్నులఁ
గారుణ్యమును జేసి కడలుకొనఁగ
మందారశాఖతోఁ మలయుఁజాలెడు కేలఁ
గాంచ నవ్యంబును పండువెలయ
నుదయాద్రికటముతో నుద్దించు నురమునఁ
గౌస్తుభంబును దివాకరుఁడుఁ దోఁపఁ
నాకలోకంబుతో నవ్వు పాదంబున
నాకాశనది యను నమృతయొప్ప
నమృత ధారాధరము మాటలాడినట్లు
భాగ్యదేవతి రూపు చేఁబట్టినట్లు
లలితగతినున్న సద్గుణాలంకరిష్ణు
విష్ణుఁజూడఁగంటి భవములు వీడుకొంటి.

సీ. పన్నగంబుల రాజుఁబగవాఁడు గూడి నీ
శయనంబుఁ బయనంబు నంతరింప
దుగ్ధవారాశికూతురు నాలుఁగూడి నీ
కరణంబుఁ జరణంబు నవదరింపఁ
బందురు చలికాఁడు సైదోడు గూడి నీ
యుల్లంబు వొల్లంబు నుపచరింపఁ
దామరబుగవాఁడు దయితుండుఁగూడి నీ
బకినూవు గుడినూవుఁ బరికరింపఁ
గంపమానమనోద్యానగతులు మాన
నేకతంబున్న మునులను నేకతంబు
లేక పాడగానవచ్చు నీలీలఁగావ
నన్నుఁ జేనాటి ధన్యుండ నంబుజాక్ష.

(భోమండు)

సీ. నీలాద్రి దనరు మాణిక్యపు శిఖరంబు
క్రియ నూత్నరత్నకిరీటమొనఁగ
గగనంబు వడిమించకొట్టిన పొల్పు నరుణాంశు
కరణిఁ గౌస్తుభము వక్షమున వెలుఁగ
జలరాశి బొదివిన సాంధ్యపయోదంబు
క్రియమీఱ పీతాంబరము వలిర్ప
మేచకాభ్రంబున మెరయు సురేంద్ర చా
పము లీల వనమాల ప్రస్ఫురిల్ల
నల్లనౌనునుజాయ మేనొప్పఁ దెల్లదమ్మి
విరుల సిరిగన్న కనుదోయి యలరుదుగాఁగ
నమరు జగదీశు సకలహితార్థజన్మ
జన్మవిరహిత వసుదేవజాతఁగాంచి

(కొ)గడగారి నరసింహపురాణము)

దశావతారములను – భీష్మున చెప్పినది.

సీ. శ్రుతి సుధాత్మభక్త సురజనసీ వధూ
మల్ల శంకర ధర్మమహితబుద్ధి
కగకూర్మకిటి నరమృగకుబ్జ రామరా
మానంత బౌద్ధ కల్క్యాహ్వయముల
నముచిమంథరకదానవబలార్జునసంక్తి
ముఖముష్టికక్షి వియుక్తఖలుల
పుచ్ఛాగ్రవృష్టవిస్ఫురదంష్ట్రనఖగుణ
పరశుబాణకరాంగఖురపుటముల
జెరివి శాల్చి యెత్తి చేరి బంధించి ని
ర్జించి యేసి కూల్చి చెరిచి పట్టి
గడఁగనున్న శౌరి కరుణాకరుఁడు సుధా
కరుఁడు మాకు భీష్మవరుఁడుగాత.

ఆంధ్రకవి రామయ్య — విష్ణుకంచీమాహాత్మ్యము

సీ. శ్రుతులును నిర్జరస్థితులును మఱుఁగుడింప
నిగుడింపఁజాలు నీనేర్పుకలిమి
ధరణియు రిపుగర్వపరణియు ధరియింప
హరియింపఁజాలు నీయలవుకలిమి
భార్గవ పర్మలిగన్న మాతను బాలింపఁ
లాలింపఁజాలు నీలావుకలిమి
గేహాని రవిసుతావాహిని సాధింప
ఛేదింపఁజాలు నీపేర్మికలిమి
జనులఁబాతకజనులనుజయపనురుప
పలదు నీనేర్పుకలిమి దివ్యమ్ములు నీకు
మత్స్యకూర్మ మహీధర మనుజసింహ
ఖర్వ రామత్రయీబుద్ధ కలికితులు.

శ్రీలక్ష్మిక — ఎఱ్ఱాప్రెగడ నరసింహపురాణము.

ఉ. చందనచారుపత్రకము సంస్తుతకౌస్తుభకర్ణికంబున
స్పందితలాంఛనభ్రమరసంజమనోజ్ఞము నై తనర్చు గో
విందు మనఃస్థలంబు ఘనరవిందముగా సొగయించియున్న యా
యిందిర మాచు గాత కృపనింపు భజాళుల భక్తవంతతిన్.

పోతరాజు భాగవతము — దశమస్కంధము.

మ. హరికిం బట్టపుదేవి పుణ్యములప్రోవర్థంబు పెన్నిక్క చం
దురు తోఁబుట్టువు భారతీగిరిసుతల్ తోనాడు పూఁబోఁడి తా
మరలందుండెడు ముద్దరాలు జగముల్మన్నించు నిల్లాలు భా
సురతన్ లేములఁబాపు తల్లిసిరి యిచ్చున్ నిత్యకల్యాణముల్.

సుదర్శనము — వీరమాహేశ్వరము.

సీ. దైతేయకాంతల తళుకుఁ గెమ్మోవుల
వీటిగా శ్రీలకు విడుకోలు
వేల్పుటిల్లాండ్ర గోవిందపు జన్నులమీఁది
యాభువ్వ పయ్యెదలకు నిలువనీడ

విశ్వజగత్త్రాణ విజయలక్ష్మీగాథ
బిరుదోత్సవములకుఁ బెండ్లివిందు
పరిపంథివాహినీ పరిచిత పరాభవ
ప్రాప్తి సంకథలను బాయనిదోవ
సేసియయ్యాది విలసిల్లుఁ జక్రమహిమ
నది ప్రయోగింపనెత్తె నయ్యచ్యుతుండు
విలయసమయసముద్భూతవిపులదహన
దారుణ స్ఫూర్జనంబు సుదర్శనంబు.

పోతరాజు భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.—

సీ. ప్రళయ మార్తాండ మండల చండతర సము
ద్భూతభూరిప్రభాపుంజమగుచు
ఘన సహస్రార నిర్గత మహోగ్రానల
జ్వాలావలీఢ దిగ్జాలమగుచు
సహజ తేజోవిశేష క్షణాంతరుద్భూత
సర్వ దివ్యాస్త్ర విస్తారమగుచు
గళిత నిర్ఘాత సంఘాత భీషణఘోష
నిర్భిన్న రాక్షసీ గర్భమగుచు
సకలశుకముఖ్యముని యోగిజనసమగ్ర
మహిత నిగమార్థ సంస్తూయమానమగుచు
వచ్చు మానసవేగమై వనజనాథ
దాసభయకర్శనంబు సుదర్శనంబు

భావన పెమ్మసంగారి అనిరుద్ధ చరిత్రము.

సీ. రక్షోవధూవృత్త వక్షోజ పరిలిప్త
కుంకుమక్షోదంబు గ్రొవ్వడంచి
శక్రారి మదవతీ వక్త్రాలకా భోగ
ఘనతమః పరిభాగ గరిమ నడంచి

క్రివ్యాత్మక యోగనిగ్రహవేళ మణిహార
కహ్లార దీపుల గర్వమడచి
దైవతాహితవీరతరుణీసముల్లాస
దరహాస చంద్రికా దర్పమడచి
చటుల సంవర్త పరివర్త చండకిరణ
శతశతాఖిల పరిదీప్తసార ఘోర
దర్శనం బగుపట్టి సుదర్శనంబు
గలుగ నీ కసాధ్యంబులు గలవెకృష్ణ.

సోముని హరివంశము:-

సీ. దైతేయ మదవతీ ధమ్మిల్లములతోడ
విరుల నెత్తావికి వీడుకోలు
దనుజశుద్ధాంత కాంతాకటాక్షములతోఁ
గలికి కాటుకలకుఁ గానివాని
దానవమానినీ స్తనకుంభములతోన
జనవు బయ్యెదలకుఁ బాయు తెరువు
దైత్యావరోధవధూ యాధరములతో
సొబగుపిడెములకుఁ జిక్కుదొడరు
చేసె సురసుందరీ కరాశీరకాల
వృంతచలితాంతకుంతలవిలపదింద్ర
కులవధూటీ లలాటికాకుంకుమంబుఁ
బడిలకొలుపఁ జక్రంబ నీధరమె కాదె.

మ. సతతంబు స్మృతియింతు జంతుమునకు సంసార క్రియారంభగా
హత శాక్యతపిపాకపట్టునగుటన్ సంగ్రామ భీమభ్రమా
గత గేహంతిక దీర్ఘ కాంతటలుత్కంఠప్రదాధ్యాకన
కతిజహాపిత కేలితామరసరత్న శ్రీవక్రము జక్రమున్,

సోముని హరివంశము - పాంచజన్యము.

సీ. వడఁకు జన్మగరాజ బడగలమీఁద వ
ర్వ్యంసహో కాంతి పేరుర (రజ) మునూప
నొల్లూతలూఁగిన యుదయా స్తగిరులచే
నాకాశలక్ష్మి కోలాటమాడఁ
దెరలెత్తి సప్తసాగరములుఁ బొరలంగ
వరుణుండు గొండిలి పరిభవింప
మొకములచాయ వేరొక చందముగనిల్చి
కమలసంభవుఁడు పెక్కుఁడ మొనర్ప
మంగలములోని పేలాలమాడ్కిఁ జుక్క
లిక్కడక్కడఁ బడ దిక్కు లెనిమిదియును
బగులఁ బాతాళములును గుబ్బతిలఁ జెలఁగె
శౌరి పూరించు నప్పాంచజన్యరవము.

భావన పెమ్మనంగారి అనిరుద్ధ చరిత్రము.

ఉ. ధన్యవిభూతిశోభితుఁడు తామరసేక్షణుఁ డొత్తె నూర్జిత
ధ్వన్యతులోగ్రనాదదలితదానవసైన్యము ధూతభూతచై
తన్యము దోషితీంద్రముఖదైవతసంస్తుతిమాన్యము న్నదీ
జన్యుదరాంతరస్థగితపన్నితజన్యము పాంచజన్యమున్.

గరుత్మంతునికి - అనుశాసనికము - సోమయాజి.

చం. ఘనతరకంధరుండు ధృఢకాయుఁడు దీర్ఘముఖుండు రక్తలో
చనుఁడు మహోత్తమాంగకుఁడు సానుసుసంగత పక్షసారమం
డనుఁడు జరిస్ఫురద్ద్యుతివిడంబితబాలదివాకరుండు లో
కనుతుఁడు సర్వనిర్వాహణకారి సుపర్ణుఁడు పుట్టె భూవరా.

భావన పెమ్మనంగారి అనిరుద్ధ చరిత్రము.

సీ. ఘనపక్షవిక్షేపజనితవాతాహతిఁ
బర్వతశ్రేణుల పాదుగదల
విపులాస్యశక్తి నావిర్భూతదీప్తుల
మలయాద్రి భావ్యాల వెలుఁగఁజార
శతకోటిశరచండజవభవారవముల
శరధులు ఘూర్ణిల్లి బరలుగదవ
వితతాద్భుతాపాది విభ్రమాదితికాంతి
దెసల మోహద్యుతి దీటుకొనఁగ
సిద్ధచారణగణనుతశ్రీ (దవ) ర్చి
మింటఁబరగు రెక్కలతోడి మేరువనఁగ
వచ్చెఁదనరాక సకలంబుఁ బిచ్చలింపఁ
బక్షిదేవుండు బుండరీకాక్షుకడకు.

కొగ్గడ హరివంశము.

సీ. పర్వ (పక్షీంద్రు) చను పతంగుండు గ
లండో కాక యరుణు నన్యూఁరుజగమున
నెఱకలు వడసి మెమ్మెడఁ బ్రవర్తిల్లెడు
మేరుఁగాంచెనో కాక మేరుశిఖరి
అంబరశ్యామాక యంబుధి పొగరుగా
భ్రమసి మొక్కెనో కాక బాడబాగ్ని
హైమమై పరగు బ్రహ్మాండంబు కర్వమై
తగఁబుట్టెనో కాక ఖగ మొకండు
వైనతేయుండు నీతృశవ్యాప్తిదీప్తుఁ
డాతఁడో కాక యితఁడని యఖిలజనులు
బహువిధానుమానారంభపరతఁజూడ
నరుగుదెంచెఁ బక్షిప్రభుఁ డభ్రవీథి. (అర్-141వ)

సోముని హరివంశము.

మ. హరిదంతద్విపదంతకుంతశిఖరాహంకారనిశ్చింత ని
ర్జరరాజార్జితవజ్రజర్జరితవిచ్ఛాయైకరోమచ్ఛవి
స్థిరవిద్యుత్ప్రతిపక్షపక్షుఁడయి వచ్చెన్ వైనతేయుండు భా
స్కర బింబమ్మును నంబరమ్ము దగమ్రింగం బట్టుచందమ్మనన్.
(స్కరబింబ ప్రతిబింబ మంబరము మ్రింగంబోలు చందంబునన్.)

(ముద్రితప్రతి)

నన్నయభట్టు - ఆదిపర్వము.

ఉ. అతతపక్షమారుతరయప్రవికంపితఘూర్ణితాచల
వ్రాతమహార్ణవుండు బలవన్నిజదేహసముజ్జ్వలప్రభా
ధూతపతంగతేజుఁ డుదితుండయి తార్క్ష్యుఁడు తల్లికిన్ మనః
ప్రీతి యొనర్చుచు న్నగసె భీమజవంబున నభ్రవీథికిన్
నిశ్శంకుని కొమ్మన.

సీ. తెలుగురాయఁడు తమ్మికొలఁకుల చెలికాని
బండిబోయనితోడి పాలివాఁడు
పన్నగస్త్రీలకు బాలిండ్ల వసపాప
మగుడింప నోపిన మగల మగఁడు
జంభారి కోకయారాక కాఁకు కానిక సేసి
యమృతంబుఁ దెచ్చిన యనవఘుండు
వినతమగ్నలపట్టి వనధిచెంగటబోయు
పగకు బాఁకలిగొన్న భవ్యబలుఁడు
పక్షములు దాల్చివచ్చిన పసిఁడికొండ
యట్టు విలసిల్లు మేటి వాహనముగాఁగ
నడచు హరి కీమ దైవసైన్యములు దాను
నసురకులమర్దనుండు జనార్దనుండు.

ఆంధ్రకవిరామయ్య – కాంచీమహాత్మ్యము.

సీ. గజకచ్ఛపంబులె... యుసి ...
కుక్షులో నికిని రాజభీతి
సకల లోకములు నే జనసత్వసంపన్న
ఖురళి కాయాత్రకు గోవృదంబు
బలశీది వబ్రమే యాలఘు రక్కలలోనఁ
జిక్కి పెంపె ... ... చిలవుల్ల
కద్రూతనూజవర్గంబు లే మహానీయ
నాగశిఖాగ్నులకుఁ జొక్కకు వటువ
యారిఁడు హరిఁగొల్వ నచ్చోటి కరుగుదెంచె
శంఖచూడాసుదక్షిణతు మహరాజ
వాహనోదార శాఖిలసాహసైక
జనిత దాక్షిణ్యుఁడైనట్టి వినతిపట్టి.

భైరవుని శ్రీరంగ మహాత్మ్యము.

ఉ. ఆయతచండతుండనిహతాహినికాయుని తప్తహాటక
చ్ఛాయుని సర్వవేదమయసన్నుతకాయుని దేవదానవా
జేయుని సప్తమేయుని నశేషవిహంగకులాధిపత్యధౌ
రేయునిఁ బ్రస్తుతింతు సుచరిత్రవిధేయుని వైనతేయునిన్.

భాగవతము – దశమస్కంధము.

క. అక్షీణకనకసన్నిభ
పక్షయుగోద్భూతఘోరపవమానమహా
విక్షేపకంపితానే
కక్షోణిధరేంద్రుఁడగుచు గరుడుఁడు వచ్చెన్.

భాస్కరుని రామాయణము - యుద్ధకాండము.

సీ. కుప్పించు సురపతి కుంభిని వడిగ్రుంగి
సర్వాధిపతితలల్ చదియఁబడుచు
నెగయు నూఁకున మీఁదికెత్తిపారిన తరు
శ్రేణులు చుక్కలం జెదరనడువ
నెఱులు పారించునేపునం గడలెత్తి
యేచువారాసులు నెడములొత్తఁ
బరుచు బల్విడి పక్షిపంక్తులు సుడిఁగొంచు
వలయంపుఁగొండ యవ్వలికిఁదూలఁ
బర్వతములు పడఁక బ్రహ్మాండకోటర
మ్మద్రువ గగనవీథి పరుగుదెంచ
రఘుకులేంద్రబంధవిఘటితత్వరితాంత
రంగుఁడగుచు పక్షిరాంగవిభుఁడు.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము - విష్వక్సేనునికి.

కం. శ్రీరమణీచరణసేవా
చారనిరూఢావధాను సత్కారిజయ
శ్రీరాజమానుదానవ
వీర భగక్త్యానుఁదలతుఁ విష్వక్సేనున్.

రాయకవి రామయ్య - కాంచీమాహాత్మ్యము.

శా. ఆప్యావక్రసచాదిసాధనవరాహీనప్రభాంగీకృతా
భివ్యంగద్యుమణిద్యుతిప్రకరుఁడై పీతాంబరాలంకృతున్
విష్వక్సేనుని కౌస్తుభాభరణు సూరిన్ శ్రీయుతుం గొల్చియా
విష్వక్సేనుఁడు వంచరించు గణరాడ్విఖ్యాతుఁడై చక్కటిన్.

నన్నయభట్టు ఆదిపర్వము - శేషునికి.

చం. బహువనపాదపాబ్ధికులపర్వతపూర్ణసరస్వతీ
సహితమహామహీతల మజస్రసహస్రఫణాలి దాల్చి దు
స్సహతరమూర్తికిన్ జలధిశాయికిఁ బాయక శయ్యయైన య
య్యహిపతి దుష్కృతాంతకుఁ డనంతుఁడు మాకుఁ బ్రసన్నుఁ
డయ్యెడున్.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.

మ. శయనంబై యుపధానమై నిలయమై సచ్ఛత్రమై పాదుకా
ద్వయమై మంగళపీఠమై మృదులవస్త్రంబై సముపోదిత
క్రియలం జక్రికి నిత్యసన్నిహితమూర్తిం బొల్చు శేషాహి న
న్నయమేధానిధిఁ గావ్యలక్షణకళాచార్యుం ప్రశంసించెదన్.

హనుమంతునికి - భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.

చం. పరిచరుఁగాఁగ జేసె నిరపాయచరిత్రుని శత్రుకానన
స్ఫురదురువీతిహోత్రుని సముజ్జ్వలమేరుసమానగాత్రునిన్
బరమపవిత్రుని న్మునిసుపర్వతతిస్తుతిపాత్రునిన్ మనో
హరఫలశేముషీకబళితాంబుజమిత్రుని వాయుపుత్రునిన్.

చిదమల్లు శ్రీగిరన్న - శ్రీరంగమాహాత్మ్యము.

శా. సంతోషంబునఁ బొంది యేలె విమలస్వాంతు న్మహాదానవ
ధ్వాంతవ్యూహవిదారణోజ్జ్వలవివస్వంతున్ యశఃపూరితా
శాంతున్ సాహసవంతు నిర్భరజయాయత్తైక విశ్రాంతు ధీ
మంతున్ ధర్మనగేంద్రకాంతుని హనూమంతున్ జవాత్యంతునిన్.

రాయసం గణపయ్య - సౌగంధికాపహరణము.

శా. అంతంతం గబళింపఁగాఁ గడఁగి బాలార్కున్ ఫలభ్రాంతివే
గంతోల్లంఘనకేళి దాఁటెను సరస్వంతు న్మహాదానవా
క్రాంతారామమహీరుహంబుల సదగ్రక్రీడఁ దుంచెన్ హనూ
మంతుండున్ గపి యున్నవిం గపులె సామాన్యాటవీచారముల్.

భాగవతులకు – పోణికి సింగరాజు పద్మపురాణము.

సీ. హరిసేవనామృతాహ్లాదుఁ బ్రహ్లాదును
    సన్నుతచారిత్రు శక్తిపుత్రు
సంగీతవిద్యావిశారదు నారదుఁ
    బుణ్యతమశ్లోకుఁబుండరీకు
భారతసంహితాఖ్యాను వేదవ్యాసు
    నతులపావనవేష్టు నంబరీషు
నవిరళజ్ఞానవిద్యాసముత్సుకు శుకుఁ
    గ్లిష్టాఘశర్దమగ్రీష్మ భీష్ము
నరు విభీషణు సనకు సనందుఁ గపిలు
వాయునందను శేషాహి వైనతేయు
లాదియగు భాగవతులను నాళువారిఁ
బరమభక్తిఁ దలంతుఁ బ్రతిదినంబు.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.

మ. వినుతింతున్ హరిభక్తిసంపున జగద్విఖ్యాతులై పుణ్యకీ
ర్తనులైనట్టి పరాశరుం గపిలు వేదవ్యాసుఁ బ్రహ్లాదు న
ర్జును రుక్మాంగదు నంబరీషుని వసిష్ఠుం బుండరీకుం మరు
త్తనయున్ భీష్ము విభీషణున్ సురమునిన్ దాల్భ్యున్ శుకున్
శౌనకున్

నారదునికి:-

సీ. ఉదయార్కరుచిఁబోర నోలదిగొన్నట్టి మే
    న్వయమున చెంగావి కోపనము మెఱయ
కన్నుల బరిగొన్న విద్యుల్లతలఁబోడ్కి
    యజ్ఞోపవీతంబు లరుతఁబోలయ

నను రైవకుసుమఁ బెట్టిన పల్లవంబుల
　　　　చాయ పస్నవు గుజ్జుబడలుగా్రల
గందువోఁ బవళేటఁ గడిగిన శశిరీతి
　　　　యొడగలి ముత్యంపు గొడుగుదనర
జగతిఁ దనుకాంతి యావనచంద్రికావి
భాతిఁ బ్రసరింప దివినుండి పార్థివేంద్రు
కొలువునకువచ్చె సభయెల్ల నెలమిఁజూడ
నారదుఁడు సర్వలోకవిహారశీలి

బమ్మెరపోతరాజు భాగవతము - ప్రథమస్కంధము.

సీ. తనచేతివల్లకీతంత్రీచయంబుల
　　　　సతతనారాయణశబ్దమెువ్వ
నానాకసంగీతహారిగీతవరసుధా
　　　　ధారల యోగీంద్రతతులుచొక్క
కపిలజటాభారకాంతిపుంజంబుల
　　　　దిశలు ప్రభారత ధీ (తదీధితి) వహింప
తనులగ్నతులసికాదామగంధంబులు
　　　　గగనాంతరాళంబు గప్పికొనగ
వచ్చెమింటనుండి వాసవనందను
గడకు మాటలాడ ... తోడ
భవ్యవిమలకీర్తిపారగుం డారాధ
నయవిశారదుండు నారదుండు.

పిల్లలమఱ్ఱి పినవీరయ్య - శాకుంతలము.

సీ. కర్పూరసవపరాగవిపాండుతనుకాంతి
　　　　యాకదొరచారుచంద్రికలుగాయ
వికటారకూటపల్లకదారముల
　　　　బద్ధమకుటంబు రేయొంద చిగురులీన

హాటకాజినోత్తరీయచ్ఛాయ బ్రహ్మకే
జఃకృశానుని పొగచాయనెఱయ
కుటిలహావిర్మహీశాబ్జలలాటంబు
నొవలిక్షైఁ జీకటి మూఁగువార
వచతురావనపద్మజాం డనలికాఖ
శంకరుం డచతుర్భుజచక్రపాణి
యఖిలలోకైకసంపూజ్యుఁ డరుగుదెంచు
నారదుఁడు శాంతిజితశరన్నీరదుండు.

విశ్వంభుని కొమ్మయ్య - వీరమాహేశ్వరము.

సీ. కడిదియుర్ధఁబుల గదిసి రాఁకలిదీర
మించు జూపుల నారగించువాఁడు
గడియసేపైన నొక్కడ నూరకుండక
త్రిభువనంబుల సంచరించువాఁడు
నూరుతంత్రులవీణె నూతనంబగు క్రియా
హేవాక మొప్ప వాయించువాఁడు
గోర్లుదాటించి నిర్నిమిత్తంబుగ
పీకున బోరుగావించువాఁడు
మునివరేణ్యుండు పద్మగర్భునికి నింపు
గొవలుపాగంగఁబుట్టిన కొడుకుగుట్ట
చనియె శర్వాణిఁగొలువంగఁ దనువిలాస
శారదాంబుదవర్ణుండు నారదుండు.

చంతలూరి చిక్కన్న - నాదికేతూపాఖ్యానము.

సీ. ప్రాశేంధుకిరణబింబస్ఫూర్తి దలపించు
విశదంపు దనుకాంతి దిశలువ్రాఁక
జగినిండ దోలఁకెడు జగుకుటాకులపొంపు
పాటించు ఘనజటాభరము మెఱయ

కాంచనమహాంగణవితానంబు గడఁగూడి
చెలువునూపుచు మృగాజినముదనర
కమనీయకోమలకరసరోరుహమునఁ
బ్రకటితమగు విపంచికదలిర్ప
హారికధాళధళశోభితమైన యట్టి
యౌవనంబు బ్రసన్నత వలరుచుండ
గగనమునుండి సమవర్తి కడకువచ్చె
సమరసంయమివరేణ్యుఁడు విద్యాగురుండు.

కవిస్తుతి.

కవులకు - వాల్మీకిస్తుతి - శాక్రమాని గంగాధరుని
బాల భారతము.

శా. శ్రీరామాయణకావ్యకల్పక పరించి స్వేదఘంటాపథో
ద్ధారప్రౌఢమనీషిసర్గమునిమార్తాండుండవక్కీర్తి ల
క్ష్మీరమ్యున్ భువనైకవంద్యుఁడగు వాల్మీకిం గవిగ్రామణిన్
ధారాళస్థిరభక్తియుక్తిఁదలతుం తత్త్వజ్ఞచూడామణిన్.

రెడ్డిపల్లి ముద్దరాజు అష్టమహిషీకల్యాణము.

ఉ. రామకథాసుధారసము బ్రహ్మపయోంబుధి మున్గియుండఁగా
నేమునివాక్యమందరమహీధరసన్మథనంబుచే సము
ద్దామత సంగ్రహించి విబుధప్రకరంబునకిచ్చెనర్థమై
వామహితుం బ్రచేతసుని యాత్మజుఁగొల్చెద నాదిసత్కవిన్.

శ్రీనాథుని భీమఖండము.

శా. శ్లోకంబుల్ శతకోటి కాండములుగా సూత్రించి రామాయణం
శ్రేకై కాతుర పెల్లపాపముల మాయింపంగ నిర్మించి సు
శ్లోకుండైన పురాణసంయమివరుం జాతు న్మనోవీథి వా
ల్మీకిన్ బహ్మపదావతీర్ణకవితాలీలావతీవల్లభున్.

కవిస్తుతి - వ్యాసులకు - గంగాధరుని బాలభారతము.

శా. సంసారార్ణవపారగుం బరమహంసవ్రాతచూడావ
తంసంబున్ శ్రుతిసంకరోద్ధరణసాధశ్రీరథేశక్రియా
హంసంబున్ బరదేశవంద్యు జలదశ్యామున్ మహాపాతక
ధ్వంసాభారతు భారతామృతనిధిన్ వ్యాసుం బ్రశంసించెదన్.

భీమఖండము.

మ. తలతున్ భారతసంహితాధ్యయనవిద్యానిర్మితిప్రక్రియా
కలితప్రౌఢ్యునిం గళింగతనయాంతర్వేదిపుణ్యస్థలీ
పులినాభోగకృతావతారు సపరాంభోజాక్షు నక్షీణని
ర్మలసాహిత్యకలాసమృద్ధికై పారాశర్యమౌనీశ్వరున్.

కవినుతి - కాళిదాసుకు - ఆంధ్రకవి రామయ్య కాంచీమాహాత్మ్యము.

శా. ద్రాక్షాపాకనవీనవైఖరిఁ బ్రబంధస్తోమముల్ సెప్పి స
ద్యత్కుండయ్యె మహాకవీంద్రులకు నాఁ డెట్టిప్రఖ్యాతుఁడో
సాక్షాద్భారతిగాక యీతఁడు మనుష్యవ్యక్తియే యుండు సం
లక్షింపంగను గాళిదాసు కృతలీలావ్యాసుఁ గీర్తించెదన్.

సంస్కృతకవులకు - జైతరాజు ముమ్మయ విష్ణుకథానిధానము.

ఉ. భారవిఁ గాళిదాసు శివభద్రుని మాఘుని బాణ భామహుం
జోరు మయూరుని దలఁతు సమ్మతియుం గవులైన వివర్ధ త
ద్వారలు వారి నెల్ల నవపద్యలసాద్యులఁ బ్రస్తుతింతు సం
సారసుఖైకసారవిలసత్కవితారసవైభవార్థినై.

గంగాధరుని బాలభారతము:-

సీ. రైవార మొనరింతు గంభీరసాహిత్య
ఘంటాపథోద్భాసుఁ గాళిదాసు
వర్ణింతు నుజ్జ్వలవాణీసుధాపూర
పాథోధిపరిబాణు భట్టబాణు

బ్రణుతింతు సద్దండభాషాపయోత్క్షిప్త
　　　　హారబాహుకేయూరుఁడగు మయూరు
సన్నుతి గావింతు చాటుధారాప్రౌఢి
　　　　గోమలకాయత్తు సోమదత్తు
భక్తినంజలి రచియింతు బ్రవరసేన
బాణ శివభద్ర భవభూతి భట్టహర్ష
భారవి మురారి హేరంబ చోరులకును
మఱియుఁ దక్కిన సుకవుల మతిదలంతు

శ్రీనాథుని భీమఖండము:-

సీ. ప్రణుతింతు రసభావభావనామహనీయ
　　　　కవితాసముల్లాసుఁ గాళిదాసు
గణుతింతు నిరవద్యగద్యపద్యనిబద్ధ
　　　　చరితోపితస్థాను భట్టబాణు
భజియింతు సాహిత్యపదవీమహారాజ్య
　　　　భద్రాసనాసీను బ్రవరసేను
వర్ణింతు నంభోధివారీచిసంభార
　　　　గంభీరవాక్సముత్కృష్టు హర్షు
బాణ శివభద్ర సౌమిల్ల భమ్మిల్లులకు
మాఘు భారవి బిల్హణ మల్హణులకు
భట్టిభత్తకవిదండిపండితులకు
గీ. ఎల్లకాలంబు నొసలిపైఁ గేలుదోయి.

అమరేశ్వరుని విక్రమసేనము:—

సీ. భట్టనారాయణభాషారమాదేవి
　　　　లబ్ధవర్ణుల కర్థలబ్ధిఁ జేయు
బాణవాగ్భవసీప్రసవమంజరి విశా
　　　　రదుల కలంకారరమణిఁ జేయు

రాజశేఖరభారతీబహుమ్నకస్యక
సుకవీంద్రులకు భావశుద్ధిఁ జేయు
మాఘవాణీకీర్తిమాధురీగతి పాక
మతులకు రోమోద్గమంబుఁ జేయు
నని మెచ్చెంగి వారియాదృగులు దలఁచి న
మస్కరించి దండి నమ్మురారి
వామనుని గుణాఢ్యు క్షేమేంద్రు నిల నలం
కారవిధులఁ దలచి గారవమున.

కవినుతి - నన్నయభట్టు - గంగాధరుని బాలభారతము.

కం. శబ్దార్థరసవిశారదు
శాబ్దికమూర్ధన్యు శబ్దశాసనబిరుదున్
శబ్దాయమానవిస్ఫుర
శబ్దఘటారభటి నన్నపార్యు నుతింతున్.

శ్రీనాథుని భీమఖండము:—

కం. నెట్టుకొని కొలుతు నన్నయ
భట్టోపాధ్యాయు సార్వభౌముఁ గవితా
పట్టాభిషిక్తు భారత
ఘట్టోల్లంఘన సమర్థు (ప్రతిష్ఠ) గాథప్రతిభున్. (ఆ1-౧౪)

కవినుతి - తిక్కనసోమయాజి - గంగాధరుని బాలభారతము.

ఉ. ఆంధ్రకవిత్వతత్వసముదంచితకీర్తిని దిక్కయజ్వ నీ
రంధ్రతరప్రభావనిధిఁ బ్రస్తుతిసేయుదు నుల్లసత్
కంధ్రగభీరమంజుతరగర్జితవిభ్రమభవ్యభంగి నై
రంధ్రికమైన చాటుమధురస్ఫుటబంధురవాగ్విజృంభికన్.

ఉ. పంచమవేదమైపరఁగు భారతసంహిత నంధ్రభాషఁ గా
వించెఁబదేనుపర్వములు విశ్వజగద్ధితబుద్ధి నవ్వఁ డ
కాంచనగర్భతుల్యున కఖండితభక్తి నమస్కరింతు ని
ర్వంచితకావ్యవైభవవిరాజికిఁ దిక్కనసోమయాజికిన్.

(భీమఖండము 1-9)

కవిస్తుతి - తెలుఁగుకవుల సమూహమునకు - ఆంధ్రకవి
రామయ్య కాంచీమహాత్మ్యము.

సీ. శబ్దశాసనకావ్యసంఘట్టనక్రియా
నందిత బుధవర్యు నన్నపార్యు
నూతభాషాపారచనోన్నిద్ర భద్రైక
చోరాజిఁ దిక్కన సోమయాజి
లక్ష్యలక్షణకళాలంకార సౌభాగ్య
సత్కావ్యవిన్యాసు శంభుదాసు
ఛందోనిబంధన చాతుర్యధౌరేయు
వాగ్ధాము వేములవాడ భీము
రసికజనపద్మదిననాథు రంగనాథుఁ
బ్రకటకృతికర్మనిస్తంద్రు భాస్కరేంద్రు
నమితరసభావు శ్రీశ్రీమురారిదేవు
సూక్తిధాము నాచనసోముఁ దలఁతు.

వసిష్ఠుని - పద్మపురాణము - మడికి సింగరాజు.

చం. కనియె శ్రుతిస్మృతిప్రకరగాఢతరార్థపటిష్ఠు దివ్యబో
ధనపదవీమహత్త్వసముదగ్రగరిష్ఠుఁ దపోవిశేషసం
జనితనితాంతపుణ్యగణసంచయపాత్రనిష్ఠు శేముషీ
జనితహితప్రభావమునిసంఘవరిష్ఠు వసిష్ఠు నయ్యెడన్.

చం. పరమవివేకసాగరుఁడు పంకజసంభవసంభవుండు భూ
మరహితవహ్నితుల్యుఁ డనఘాంతపోనిధి విష్ణుభక్తిత
త్పరుఁ డఘదూరుఁ డాద్యుఁడు కృపారసచిత్తుఁడు దివ్యబోధను
స్థిరుఁడగు నవ్వసిష్ఠుఁ డరుదెంచె దిలీపనృపాలు పాలికిన్.

భారతము - (వ్యాసులకు)

ఉ. ప్రాంశుపయోదనీలతనుధాతు సుజ్వలదండధారుఁ బిం
గాంశు జటచ్ఛటాధరణు నాగమపుంజపదార్థతత్త్వని
ష్పంకశుకాత్కుఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్యు భారతీ
వంశవివర్ధనుం ద్రిదశవందితు సాత్యవతేయుఁ గొల్చెదన్.

వ్యాసులకు – ప్రబంధపరమేశ్వరుని నారసింహపురాణము.

సీ. ప్రోగులై యెందును బ్రోగేర్పడకయున్న
శ్రుతులన్నియును నోరి సూత్రపఱచి
ముఖ్యశాస్త్రంబులు మునికోటి చదివించి
యెల్లచోట్లను వెలయింపఁబనిచె
నాదిపురాణంబు లద్భుతంబుల
పేరులు పెట్టి రూపించి తెలిపి
పంచమవేదమై పరగు మహాభార
తము చేసి పురుషార్థసమితిఁ దేర్చె
పుట్టినప్పుడ సంస్కృతి పాలముఁగడవు
గట్టి మెరుకఁబండినప్రోడ పట్టిగనిమె
సెవ్వఁడట్టి సద్గురు నుతియించి భక్తి
విష్ణుమాహాత్మ్యకథ మీకు విస్తరింతు.

నిశ్శంకునికొమ్మయ – వీరమాహేశ్వరము.

సీ. పులినంబు తోలాచమాలు పుండరీకాక్షుని
యవతారభేదంబు కవులరాజు
బహుపురాణగ్రంథభారతసంహితా
పరగు భవక్రియాపండితుండు
కత్రిపన్నియవాఁడు కౌరవాన్వయకర్త
శ్రుతులేర్పరించిన సూత్రధారి
సిద్ధసీకారమష్టింపచాధ్యక్షుండు
శుకునికూరిమితండ్రి సకలవేది
శాళికేయుండు యోజనగంధిపట్టి
తత్త్వనిష్ణాత ఘన తపోధర్మరాశి
నైమిశారణ్యమునిసభాభూమి వెలమి
నేగ నొకనాఁడు వ్యాసమునీశ్వరుండు.

పద్మపురాణము:—

చం. అతులమునీంద్రఁ జేర్చి నిగమావలి శిష్యుల కిచ్చి నాశ్రముల్
ధృతి నొనరించి పెంపెసఁగు దివ్యపురాణములెల్లఁ జెప్పి భా
రత,మనుపేరి వేదము స్థిరంబుగ జేసెను విష్ణుమూర్తి నా
రత మహనీయబోధను బరాశరసూను గురించి మ్రొక్కెదన్.

చిరుమూరి గంగరాజు - కాశీఖండోపాఖ్యానము.

కం. హరిదాసును వనవాసును
బరిచితపరమాత్మవాసు భాసురవాసున్
... ...
విరచిత కాశీనివాసు వేదవ్యాసున్. (అ - వ)

నన్నయభట్టు - ఆదిపర్వము.

ఉ. భారతభారతీశుభగభస్తిచయంబులఁ జేసి ఘోరసం
సారవికారసంతమసజాలవిజృంభముఁ బాచి సూరిచే
తోరుచిరాబ్జబోధనకరుండగు దివ్యుఁ బరాశరాత్మజాం
భోరుహమిత్రుఁ గొల్తు మునిపూజితు భూరియశోవిరాజితున్.

శుకయోగికి - భాగవతము

సీ. ప్రతి నిమేషముఁ బరబ్రహ్మంబు వీక్షించి
మతిఁ జొక్కి వెలుపల మఱచువాఁడు
కమలంబు మీఁది భృంగముల కైవడి మోము
పైనెరసిన కేశపటలివాఁడు
గిరవాసి మాయ నంగీకరించిన భంగి
వసనంబు గట్టక వచ్చువాఁడు
వంగిగాడని వెంటఁబాటు భూతములకా
బాలురకోసశబ్దములవాఁడు
మహితపదజానుజంఘోరుమధ్యహస్త
బాహువక్షోగళాననఫాలకర్ణ
నాసికామస్తకప్రభానయనగరిమఁ
దైన యవధూత శుకమూర్తి యరుగుదెంచె

కశ్యపునికి - శ్రీరంగమహాత్మ్యము.

మ. జగములన్నియు దలంపులోన సృజియింపం జేయువాగ్వల్లభున్
మిగులంగూర్మిఁ దనూజుఁగాఁగనిన లక్ష్మీనాథుఁ డెవ్వానికిం
బొగడొందన్ సుతుఁడయ్యె నట్టి సుమహాత్మున్ నెంతయున్ బ్రశంసింపఁగాఁ
దగదే కశ్యపసన్మునీంద్రుని విశుద్ధజ్ఞాననిస్తంద్రునిన్.

(అ 1-ప-24)

భరద్వాజునికి -కూడిచెర్ల తిప్పరాజు కాంచీమహాత్మ్యము.

మ. జ్వలదగ్నిప్రథమానతేజుని భరద్వాజున్ న్వసిద్ధాంతవ
ల్లలభాస్వత్ప్రథాను పింగళజటాలంకారుఁ గృష్ణాజినో
జ్జ్వలసంవ్యానుఁ దపఃకృశీకృతతనున్ శాంతాత్ము బ్రహ్మైకని
శ్చలచిత్తు న్విజితేంద్రియుం బ్రముదితస్వాంతుం గృపావంతునిన్.

శ్రీనాథుని నైషధము—

శా. ఘోరంబైన తపోవిశేషమున సద్యోజాతవక్త్రంబునన్
గౌరీవల్లభుచేత దీక్షగొనుచున్ సప్తర్షులం దొక్కఁడై
తారారాశి నలంకరించి కనియెం ద్రయ్యర్థసంఘాతమున్
భారద్వాజమహామునీంద్రుఁడగదే భక్తిం బ్రశంసింపగన్.

(అ 1-19)

బృహన్నారదీయము—

శా. అంభోజాసనవదనాంబుజభవుం డధ్యాత్మవిద్యోన్నతా
రంభుం డిద్ధతపోవిశేషశమితప్రస్ఫీతఘోరాఘసం
రంభుం డంచితశాంతిసంయుతుఁడు భారద్వాజమౌనీంద్రుఁడు
జృంభించె న్వరసప్తసంయమిజనశ్రేణీసమద్భాసియై.

విశ్వామిత్రునికి - శాకుంతలము - పిల్లలమఱ్ఱి వీరయ్య.

సీ. పంచాక్షరీమంత్ర పరమపావనమదర్థ
వాసనాసురభి యెవ్వానిబుద్ధి
శ్రుతిపాఠపూతవాక్ప్రతిమాఖస్తుతులచే
వదలెనెవ్వఁడు నవస్వర్గసృష్టి

శాంభవాండయ్యఁ దక్షశ్శక్తినెవ్వఁడు
బ్రహ్మర్షియై మెఱయ బ్రహ్మరథముఁ
బండెవాఁడి దివంబు పంచియిప్పించె ని
శ్శంక నెవ్వఁడు హరిశ్చంద్రునకును
సమ్మహాత్ముండు సకలలోకైకవినుతుఁ
డార్యసేయునితోడి మండ్రిటకాఁడు
నిష్ఠతోడుత నైశ్వర్యనియమవృత్తిఁ
దపము సకుసుండె సంబికాధవుని గూర్చి.

గౌతమునకి – పెతపాటి భోమయ కేదారఖండము.

సీ. చరియించువారికి సంకల్పసిద్ధిగా
నిర్మించె నెవ్వాఁడు నిజవనంబు
సార్వకాలిక ఫలసస్యంబుగల్పించి
వరమునిశ్రేణి నెవ్వాఁడు బ్రోచె
చీఁకటితప్పు సేసిన నెవ్వఁడు తలించె
నింద్రుసిలను వెల్ల హేయముగను
సర్వసురశ్రేణి కొమరి లేకుండఁగఁ
బలికెనెవ్వఁడు శ్రీశాపంబు మెరసి
యట్టి శ్రీవీరశైవాగమాదివేది
యైన గౌతమసంయమి యాశ్రమంబుఁ
బొంత నెంతయు నొప్పారి పొగడనగడు
సనఘుబాసన శ్రీవైజయంతిపురము.

భైరవుని శ్రీరంగమహాత్వము:— (మార్కండేయునికి)

శా. చండాంశుప్రతిమప్రతీకరుచు లాక్షాచక్రవాళంబునన్
నిండంబర్వఁ బ్రవాళ వాటలజట సీకంబుమాలం గ్రియా
పాండిత్యప్రథమానసంయమికదంబంబర్థి సేవింప మా
ర్కండేయుండరుదెంచెఁ దన్మఖదిదృక్షాకౌతుకోల్లాసియై.

వీరమాహేశ్వరము—

సీ. కల్పాంతవార్ధి మోఁకాలి బంటిగా నేయు
శ్రీశ్వరుఁడొంటికైఁ దిరిగినాఁడు
వటపత్రవిధిని నెక్కొటినున్న బాలునే
శాపసాధివుఁడు ముద్దాడినాఁడు
తనపేర నే తపోధనమౌళి సుస్థిర
స్థితిబురాణంబు సంధించినాఁడు
హరుని మెచ్చించి సంహారకాలుని జరూ
న్మాద మే మునిరాజు మాన్పినాఁడు
గనిమొనటువంటి సంయమీంద్రుని మహాత్మ్య
దనయుఁడగు మృకండుని ధర్మపత్ని
సహజశివభక్తిరతుని విశ్వప్రసిద్ధ
వనఘకీర్తి మార్కండేయుఁ డనెడివాని.

మృకండునికి - శైలరాజము మృత్యుం విఘ్నకథానిధానము

సీ. ఆయువగ్గలముగా నాశీర్వదింపుచో
నేపుణ్యుఁబురుడింతు రెల్లవారు
జనులకు నేమహాత్మ్యని పురాణము సర్వ
వర్ణాశ్రమాచారనిర్ణయంబు
నేయమ్య చేసిన యీశ్వరస్తోత్రముల్
పఠియించినను మృత్యుభయము వాయు
... ...
శివలింగములఁ బ్రతిష్ఠించినెగడె
పట్టిలో శైలమాన్య మహానుభావు
సుతునిగాఁబడసి వెలసిన సుకృతమయుని
ఘనమృకండుమునీంద్రుని గరివిభుండు
గనిమోఁదోలుమేన సుకృతపాకము నఁజేసి.

అగస్త్యునికి - భీమేశ్వరపురాణము - శ్రీనాథుఁడు.

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి నిట్ట్రింతు లింకించె
గంభీరకంఠహుంకారగర్జ
ప్రణవప్రంచాక్షరోపనిషత్ప్రపంచంబు
నెవ్వాఁడు శివునిచే నేర్చికొనియె
కడసిల్లుధరయొడ్డ గడవెడ నెవ్వాఁడు
క్రోలుసెఁ గటిలచందమునవంచె
వంభోధు లేడింటి నాపోశనంబె త్రి
కలిగించె నెవ్వాఁడు క్రిమ్మఱంగ
భీమనాథేశ్వరుఁడు గౌరిఁబె డ్లియాడి
దక్షిణాముఖకల్యాణదర్శనమున
వత్సరము వత్సరమున నెవ్వానిఁజేకు
వతఁడు గగనాగ్రమాణిక్య మరుగుడించె

కాశీఖండము:—

సీ. ప్రణవపంచాక్షరోపనిషత్ప్రపంచంబు
కడదాఁక నెఱిఁగిన కఱివలాని
వాతాపిదైత్యు నిల్వలునితోఁ గూడంగ
జఠరాగ్ని వేల్చిన సవనకర్త
కోపించి నహుషుని గుంభీనసంబుగా
హుంకారమిచ్చిన యుగ్రతేజ
వానకాలమునందు వండువట్టిన నీటి
కాలుష్యముం దెలుపు కతకఫలము
పాండుభసిత త్రిపుండ్రాంక ఫాలభాగ
భద్ర రుద్రాక్షమాలికా భసితవక్షు
భార్యయును దాను నేతెంచు పరమశైవుఁ
గాంచె వింధ్యాచలేంద్రంబు కలశభవుని.

ఋశ్యశృంగునికి - భాస్కరుని రామాయణము - బాలకాండము.

ఉ. అంగన లేగుదెంచి మదమారగ గాంచి రథీతవేదవే
దాంగుని సర్వసంయమిసమాఖ్యాబ్జపతంగుని నిర్జితేంద్రియా
సంగుని లిప్తభూతలపదంగుని సద్గుణసంగునిన్ వ్రతా
భంగుని సంతతోదితతపఃకృతభంగుని ఋశ్యశృంగునిన్.

దేవేంద్రునికి - భావన పెద్దన్నగారి అనిరుద్ధచరిత్రము

సీ. ఉచ్చైశ్శ్రవంబును మరుద్ఘదసుగంధి
హేలాపాళీవిలోలాలికలర
వాసితమై వాలు నశ్రసు డాలంబు
వాహనంబులు వీరవైరిభీష
ణాంశులమించు సూరంచులకైదువు
కొమరారుపరివార సమరగణము
కట్టన వ్రేవులు పౌలోమి యాగతి
నెల్లభోగములకు నెల్లయగుచు
విలసదమరికరాంభోజవీజ్యమాన
చామరానిలసంచారచలితచారు
చికురభారుండై చూడగ జెలువుమిగిలి
వేయుగన్నుల యింద్రుడు విభుడు దరుణి.

అగ్నిదేవునికి - వురుషార్థసుధానిధి - పిల్లలమఱ్ఱి వీరయ

సీ. భర్గభట్టారకు భార్యాయమునాత్రికి
పాణ్యాత్తురుని కూర్మిజనకునకును
మేషరాజము నెక్కు మేటిరౌతునకును
రాధీశు పొరుగు దిశాధిపతికి
హరిణవాహనుని నెయ్యపు సంగడీనికి
సామిధేనిప్రియాప్వాంతునకును
యాయజూకులయిండ్ల సనగుజట్టమునకు
స్వాహాస్వధాప్రాణవల్లభునకు

దండములు వెట్టెదము మోడ్చెదము కరములు
సేవ యొనరించెదము మమ్ముఁగావు ప్రోవు
యాగవేదికి విచ్చేయు మారగింపఁ
ప్రథమజన్మలయింటి కల్పద్రుమంబ.

వీరమాహేశ్వరము —

సీ. కఱకుచీకటుల మూఁకలు నుగ్గునూచగా
నరిది మూఁక త్రొగు నెరతనంబు
బొట్టెటిరాయని చౌళమంబు గదలించి
వాహ్యాళిగదలెడి వైభవంబు
క్రతుభాగములు దెచ్చి కైతవ్వగాకుండ
వేల్పుల కందించు నెరవుసొంపు
మూడుమూర్తులు దాల్చి మురువుతో జన్మంపు
వేదిపై గొలువుండు విభ్రమంబు
నీకుఁ జెల్లు నొరులు నీతోడిసాటికి
బేరుగ్రుచ్చి యెన్నలేరు జగతి
వశమె నిన్నుఁబొగడ స్వాహావధూకుచా
భ్యున్నతప్రాకార యోహుతాశ.

ఆంధ్ర సాహిత్య పరిషత్తు

కాకినాడ.



1949 - 50

విరోధి సంవత్సర ఆయవ్యయ

పట్టిక.

విరోధిసంవత్సరము (1949-50)

ఆయవ్యయపట్టిక.

వివరము.		మొత్తము.
1. సంవత్సరాది నిలువ		238-10-2
2. బ్యాంకినుండి వచ్చినవడ్డీ		700-10-0
(శ్రీబొబ్బిలివారి పత్రము ల పై ములవలన	400-0-0	
శ్రీవెంకటగిరివారి ,,	300-0-0	
చిల్లరజమ, వడ్డీ	0-10-0	
	700-10-0	
3. పత్రిక చందాలు		18- 0-0
4. పుస్తక విక్రయము		1998- 0-9
5. కొత్తపల్లి సుబ్రహ్మణ్యముగారి శాశ్వతజమ		3- 7-0
	మొత్తము	2958-11-11

1949-50 విరోధిసంవత్సరము ఆయవ్యయపట్టిక.

వివరము.	మొత్తము.
1. బ్యాంకి వ్యయములు	3- 8-0
2. బదులుతీర్చినవి	500- 0-0
3. పోస్టువ్యయము	19- 2-9
4. ఉద్యోగుల జీతములు	658- 8-0
5. ఉద్యోగుల ప్రయాణవ్యయములు	5- 0-0
6. పత్రికలకు కాగితము & ముద్రణము	167- 3-0
7. చిల్లరబైండింగు	63- 3-0
8. విఘంటుబైండింగు	702-13-0
9. పత్రికలకు చందాలు & కొనిన పుస్తకములు	196- 1-3
10. పాతబు	37- 6-0
	2352-13-0
సంవత్సరాంతమున నిలువ	605-14-11
మొత్తము	2958-11-11

పుస్తక విక్రయము

	వెుత్తము
1. విప్రనారాయణ చరిత్రము	7- 6-0
2. జైమినిభారతము	17- 7-0
3. యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము	10- 0-0
4. జ్యోతిశ్శాస్త్రసారము	0- 8-0
5. జ్ఞానప్రసూనాంబికా శతకము	0- 4-0
6. సర్వేశ్వరశతకము	0-15-0
7. కావ్యాలంకార చూడామణి	0- 8-0
8. అకారాద్యముద్రిత గ్రంథసూచిక	0- 8-0
9. ప్రాకృతభాషోత్పత్తి	0-12-0
10. శివతత్త్వసారము	5- 8-8
11. చంద్రభానుచరిత్రము	2-11-0
12. శివరాత్రిమాహాత్మ్యము	5- 5-6
13. ఆర్యభాషావిభాగము	0- 8-0
14. ప్రాస్వరంగములు	0-15-0
15. మన్నారుదాస విలాసనాటకము	2- 4-6
16. కాళిందీకన్యాపరిణయము 1 భా	5- 2-0
17. డిటో 2 భా	2- 7-0
18. రెడ్లనాటి రెండుశాసనములు	0- 4-0
19. ఆంధ్రధాతుమాల	0-12-0
20. శాసనపద్యమంజరి 1 భా	13- 1-9
21 డిటో 2 భా	1-10-9
22. శతకసముచ్చయము 2 భా	1- 4-0
23. పరిషత్పుస్తకభాండాగారము 2 భా	0- 8-0
24. డిటో 3 భా	0- 8-0
25. నూతాంధ్రవ్యాకరణము	1- 0-0

		మొత్తము
26.	రసాభరణము	0- 8-0
27.	షోడశకుమార చరిత్రము	0-15-0
28.	ఆంధ్రీకృతహంససందేశము	0- 8-0
29.	రాయవాచకము	1- 7-8
30.	సింహాసనద్వాత్రింశిక 1 భా	6- 4-9
31.	డిటో 2 భా	5- 9-0
32.	నిఘంటుచరిత్రము	1- 8-0
33.	ఆంధ్రకౌముది	1- 0-0
34.	Dravidian Lexic graphy	0-12-0
35.	Defence of Literary Telugu	0- 8-0
36.	చాటుధారాచమత్కారసారః	1- 0-0
37.	సాంబోపాఖ్యానము	6-10-0
38.	రసార్ణవాలంకారము	0-15-0
39.	కవిజనోజ్జీవని సమస్యలు	0- 4-0
40.	రఘునాథరామాయణము	1- 7-0
41.	రజతోత్సవ సంపుటము	3-14-0
42.	అరవదేశమునందలి ఆంధ్రవాఙ్మయము	0- 4-0
43.	లక్షణసారసంగ్రహము	0- 8-0
44.	లౌకికన్యాయవివరణము	1- 0-0
45.	కావ్యాలంకారచూడామణి పాఠభేదములు	0- 8-0
46.	సీతారామచరిత్రము	2- 9-0
47.	విడిసంచికలు	9- 0-0
48.	ఉత్తరరామచరితము	1-14-0
49.	అమరుకము	1-14-0
50.	చంపూరామాయణము	1-14-0
51.	ఆధునికాంధ్రవాఙ్మయ వికాసవైఖరి	1-14-0

			మొత్తము
52.	శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు	1 భా	559-12-0
53.	డిటో	2 భా	485-12-0
54.	డిటో	3 భా	481-12-0
55.	డిటో	4 భా	489- 4-0
			1998- 0-9

కిళాంబి రాఘవాచార్యులు
వింజమూరి వెంకన్నపంతులు
కార్యదర్శులు.